స్థాపితము 1923 రిజిస్టరు నెం 92ఎ.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

ఇరాక్‌లో భారతరాయబారిగా సాదతలీఖాన్

న్యూఢిల్లీ, అక్టో 16

ప్రధానమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి, పార్లమెంటుసభ్యుడూ అయిన శ్రీ సదత్ అలీఖాన్ ఇరాక్‌లో భారత రాయబారిగా నియమితులైనారు. ఆయన డిసెంబరులో కొత్తపదవిని స్వీకరిస్తారు.

శ్రీ సదత్ అలీఖాన్ 1913 లో హైదరాబాదులో జన్మించారు. నిజాం కాలేజీలోనూ, ఆక్సఫర్డులోనూ విద్యాభ్యాసం చేశారు. 1952 లో లోక్‌సభకు ఎన్నికైనారు. 1953 నుంచి ప్రధాన మంత్రి పార్లమెంటరీ కార్యదర్శిగా వున్నారు.

మీనన్‌తో కృపలానీ పోటీ అంతర్యం

బొంబాయి, అక్టో 16: కాంగ్రెసును కమ్యూనిస్టుల కాటి నుండి కాపాడడంలో సహాయపడడమే తాను కేంద్ర మంత్రి శ్రీ కృష్ణమీనన్‌తో ఉత్తరబొంబాయి నుండి స్వతంత్రుడుగా పోటీ చేయడంలోని అంతర్యమని నేడు ఆచార్య కృపలానీ ప్రకటించారు. క్విటిండియా ఉద్యమ వ్యతిరేక, చైనా దురాక్రమణపట్ల జాతి భావాలతో ఏకీభవించని వ్యక్తి అయిన శ్రీ కృష్ణమీనన్ కమ్యూనిస్టుల పట్ల స్నేహభావం కలవాడనీ ఏ ప్రయోజనమూ లేని దే కమ్యూనిస్టు లాయనను వల్లెత్తుమాట అనకుండా ఉండేలాగు కానీ కృపలానీ అన్నారు. మీనన్ ఓటమి నెహ్రూ ఓటమి కాజాలదంటూ యీ విషయమై నెహ్రూ నలభై పదయినా ఉంటే తప్పక తానాలోచిస్తానన్నారు.

సంపుటి: 14 సంచిక: 271 :: హైదరాబాద్, మంగళవారము 17 - 10 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

9 లోకసభ స్థానాలకు మనహా అందరు అభ్యర్థుల పేర్లు ఖరారు

ఆక్షేపణల యుక్తంగా పి. ఇ. సి. ఏకగ్రీవాంగీకారం

నేడు జాబితాలవిడుదల

తిరిగి నవంబరు 7 న ఎన్నికలసంఘ సమావేశం

హైదరాబాదు, అక్టో 13

తొమ్మిది లోకసభా స్థానాలకు మినహాయించి అన్ని శాసనసభా లోకసభా స్థానాలకై కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను నేడు ప్రదేశ్ ఎన్నికల సంఘం ఖరారు చేసింది. సిఫారసు చేయబడిన అభ్యర్థుల జాబితాను రేపు పత్రికలకు విడుదల చేస్తారు. 60 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి కొందరు తెలిపిన ఆక్షేపణలతో పాటు త్రిసభ్య సంఘం జాబితాను పి.ఇ.సి. ఏకగ్రీవంగా ఆమోదించిందని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వెమ్మరాజు వెంకట్రావు తెలిపారు.

అభ్యంతరాలు ఆక్షేపణలు తెలుపబడిన 61 అసెంబ్లీ స్థానాల విషయంలోను ప్రతి స్థానానికి సంబంధించినప్పుడు అన్నిపర్యాయాలూ కాకపోయినా ఒకే ఒక వ్యక్తి భిన్నాభిప్రాయం వ్యక్తపరుస్తూ వచ్చారని శ్రీ వెంకట్రావు అన్నారు.

మిగిలిఉన్న 9 లోకసభా స్థానాల అభ్యర్థుల విషయమూ ఇంకా త్రిసభ్య సంఘమే తేల్చలేదనీ ఆ స్థానాల అభ్యర్థులను త్రిసభ్య సంఘం తెల్పినప్పుడు సమావేశమై తిరిగి ఎన్నికల సంఘం సమావేశమై ఆజాబితాను పరిశీలిస్తుందనీ కూడా శ్రీ వెంకట్రావు నేడన్నారు. ఈ తేలని స్థానాల్లో హైద్రాబాద్ నగరంనుండిఉన్న రెండు స్థానాలూ ఉన్నాయి.

ఎ. ఐ. సి. సి. పరిశీలకుడుగా వోజైన కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఏకగ్రీవాంగీకారం కొరకు ప్రయత్నించిన త్రిసభ్య సంఘాన్నీ, సహకరించిన ప్రదేశ్ ఎన్నికల సంఘ సభ్యులనూ అభినందించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అభ్యర్థుల జాబితా విషయములో కొంత గందరగోళం ఉంటుందని కొందరనుకున్నారుగాని ఇక్కడి రాజకీయ ప్రముఖుల పరిస్థితులను గుర్తించి ఏకగ్రీవాంగీకారాన్ని వీలున్నంతవరకూ సాధించగలిగారని శ్రీ కృష్ణప్ప పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 311 స్థానాలున్నవి- తెలంగాణ ప్రాంతంలో 5 సంవత్సరాల క్రితమే యెన్నికలు జరిగినవి- కాని ఆంధ్రలో ఎన్నికలు నిర్వహింపబడి యిప్పటికి 8 సంవత్సరాలయింది. ఏ- ఐ- సి- సి- పరిశీలకులు శ్రీ ఎమ్- వి- కృష్ణప్ప బాలామట్టుకు ఎన్నికల సంఘ సమావేశాలన్నిటిలో పాల్గొన్నారు.

తుది నిర్ణయం కేంద్ర కమిటీదే

ఎ. ఎన్, ఎస్. విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

రానున్న ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించేందుకై గత వారమునుండి యిచట సమావేశమగుచున్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ నేడు అభ్యర్థుల జాబితాకు తుది రూపమిచ్చింది.

నేడు ఆమోదించబడిన జాబితాలో 241 మంది అభ్యర్థులను కమిటీ ఏకగ్రీవముగా సిఫార్సు చేసింది. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ జాబితా ఒక సూచనా పాత్రయమైనదే. దీనిని కేంద్రపార్లమెంటరీ బోర్డుకు అంపుతారు.

గత ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిన స్థానాల అభ్యర్థుల జాబితాను యిదివరకే కేంద్రకమిటీ కంపుట జర్గింది. అట్టిస్థానాలు 33.

900 శాసనసభ, 48 లోకసభస్థానాలకు 1200 లకు పైగా దరఖాస్తులు వచ్చినవి. కాంగ్రెసు టిక్కట్ల పంపిణీ విషయమై పెక్కు సూచనలు కూడ వచ్చాయి. అభ్యర్థుల నిర్ణయ బాధ్యతను ఎన్నికలకమిటీ త్రిసభ్య నడపోత సంఘానికి అప్పగించింది శ్రీయుతులు పళ్ళంరాజు, కాసు బ్రహ్మానందరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజుతో కూడిన ఈసంఘం కాంగ్రెసు అధిష్ఠాన వర్గ ఆదేశాల ననుసరించి జాబితాను తయారుచేయుటలో యెంతో శ్రమపడాల్సివచ్చింది పై ముగ్గురితో నడపోత సంఘం అన్ని విషయాలను నిశితముగా పరిశీలించిన తర్వాత ప్రత్యర్థుల పోటీకి నిలిచి నెగ్గగల అవకాశమున్న కాంగ్రెసువాదుల జాబితాను ఒకదానిని తయారు చేసింది.

అభ్యర్థుల జాబితాలు తెలుపబడిన తరువాత అసంతృప్తి అనేది ఒక్కటి మిగిలిపోయింది. ఆ అసంతృప్తి ఎన్నికల సంఘం సమావేశమై ఆ జాబితాను పరిశీలిస్తుందనీ కూడా శ్రీ వెంకట్రావు నేడన్నారు. ఈ తేలని స్థానాల్లో హైద్రాబాద్ నగరంనుండిఉన్న రెండు స్థానాలూ ఉన్నాయి.

రహస్యంగా ఆయుధాల తయారీ

పంజాబులో ఒక ఫ్యాక్టరీపట్టివేత, ఒకరి అరెస్టు

జలంధర్, అక్టోబర్ 13

పంజాబులోని దొంగలకు, సమాజ విద్రోహులకు సరఫరాచేసేందుకై ఆయుధాలను, మందుగుండు సామగ్రిని ఉత్పత్తిచేయుచున్న ఒకఫ్యాక్టరీని యిచట పోలీసువారు కనుగొన్నారు. ఫ్యాక్టరీయజమాని అని అనుమానింపబడిన తేజసింగ్ రామ్‌గర్ హియాగృహంపై పోలీసుదాడి జరుపగా ఒక దేశవాళీ పిస్టల్, ఆయుధాలనుమందుగుండును తయారుచేయు పరికరాలు లభించినవి. హోషియార్‌పూర్‌లో జరిగిన ఒక దొంగతనం కేసులో పట్టుబడిన ఓందత్తు ఆను నాతనివల్ల యీ రహస్య ఆయుధాల ఫ్యాక్టరీ ఉదంతము తెలిసింది. తేజసింగ్ రామ్‌గర్ హియాను పోలీసు అరెస్టుచేసింది.

వరంగల్ జిల్లా కమ్యూనిస్టులు

దాదాపు 200 మందిపార్టీకి రాజీనామా లిచ్చారట

హైద్రాబాద్, అక్టో 16

వరంగల్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు దాదాపు 200 మంది పార్టీ సభ్యత్వమునకు రాజీనామాలిచ్చి వివిధపనికారు, తదితర ప్రజాసంస్థల్లో పనిచేయుచున్నారు. శ్రీయుతులు ఎ సాయిలు, కె. నర్సయ్య, సి. సాంబయ్య, జి. రాజమౌళి, పాములపర్తి సదాశివరావు అట్టివారిలోముఖ్యులు.

ఉస్మానియా ఆర్ట్స్ మరియు కామర్స్ కళాశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవము నేటి (17వ తేదీ) మధ్యాహ్నము 1-30 గంటలకు విశ్వవిద్యాలయపు గది నెం 57 లో జరుపబడును. డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు అధ్యక్షతవహింతురు శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు సమితిని ప్రారంభింతురు.

డాక్యుమెంటరీలనిర్మాణానికిరాష్ట్రంపూనిక

నవంబరు 1న 'పంచాయత్‌రాజ్' చిత్రం విడుదల: సమాచారశాఖ కృషి విస్తరణపై మంత్రి వివరణ

చిత్తూరు, అక్టోబర్ 16

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తయారు చేయించిన మొట్ట మొదటి డాక్యుమెంటరీ చిత్రం "ఆంధ్రప్రదేశ్ లో పంచాయత్ రాజ్" రాష్ట్రావతరణోత్సవసందర్భంగా నవంబరు 1 న విడుదల కాగలదని సమాచార మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలోను, యావద్దేశంలోను కూడా సినిమా హాళ్ళలో ప్రదర్శనకు అనువుగాడాక్యుమెంటరీలను తయారు చేయించే నూతన కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచారశాఖ చేపట్టిందనీ ఇంతేకాక త్వరలోనే రాష్ట్ర ప్రగతి కృషిని వివరించే నెలవారీ వార్తా చిత్రాలు కూడా తయారుచేయించనున్నామనీ శ్రీరంగారెడ్డి తెలియజేశారు. కేంద్రప్రభుత్వ ఫిలింస్ డివిజన్ సహాయ సహకారాలతో యీ డాక్యుమెంటరీలు వార్తా చిత్రాల ప్రదర్శనం నిర్వహించబడుతుంది. ఈ వ్యవహారాల నిమిత్తం రాష్ట్ర ఫిలిం అడ్వయిజరీ బోర్డు కూడా ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటించారు.

బ్లాకులు పంచాయతీ సమితుల స్థాయిలో యీసమాచారశాఖసిబ్బంది ఉండాలన్న ఒక దృక్పథం ఉందనీ అందుకని సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనయిజర్లను సమాచారశాఖ సిబ్బందిగా లీనీకరించే ఆలోచన ఒకటి పరిశీలనలో ఉన్నట్లు కూడా శ్రీరంగారెడ్డి తెలియజేశారు.

ఎగ్జిబిషన్లు ప్రజా జీవితములో ఒక ప్రధాన స్థానము ఆక్రమిస్తున్నందున అన్ని ఎగ్జిబిషన్లలో ప్రభుత్వం పాల్గొనే వ్యవహారాలన్నీ సమాచార శాఖ ద్వారానే నిర్వహించడానికి నిర్ణయించబడిందని కూడా శ్రీ పిడతల రంగారెడ్డి వెల్లడించారు. వివిధ శాఖల నుండి సమాచారము సేకరించి పత్రికలకు అందించే సౌకర్యము కోసము సెక్రటేరియట్‌లో ఒక లయజాన్ అధికారినినియమించాలనితలపెట్టబడిందనీ విజయవాడలో పత్రికలతో సంబంధాలకయి ఒక పత్రికా సంబంధాల అధికారి నియమించబడ్డారనీ రాష్ట్రంలోని వివిధ ప్రగతి కృషి రంగాలను స్వయముగా అవగాహన చేసుకోడానికి అనువుగా జర్నలిస్టుల్ని రాష్ట్రప్రదర్శన యాత్రకు తీసుకపోయే పథకము ప్రకారము మరోజట్టు జర్నలిస్టులను జిల్లాలనుండి రప్పించి నవంబరాఖరుకు యాత్రకు పంపడానికి తలపెట్టామనీ కూడా సమాచార మంత్రి వివరించారు. నగరములోని పత్రికలకే కాక జిల్లాలలోని పత్రికలకు కూడా ఫొటోబ్లాకులు సప్లయ్ చేయబడగలవనీ తెలుగు, ఉర్దూ ఇంగ్లీషుల్లో వలె హిందీలో కూడా ఆంధ్రప్రదేశ్ పత్రిక ప్రచురించ నిర్ణయించబడిందనీ కూడా మంత్రి తెలిపారు.

సమాచారమంత్రి శ్రీరంగారెడ్డి యీనెల 8 వ తేదీన చిత్తూరులో సమాచార కేంద్రాన్ని ప్రారంభిస్తూ పై అంశాలన్నీ ప్రకటించారు. జిల్లా కలెక్టర్ శ్రీ బి. కె. రావు అధ్యక్షత వహించారు. సమాచారశాఖదైరెక్టర్ శ్రీ నరేంద్రలూథర్ స్వాగతమిచ్చారు. సమాచారశాఖ ఇప్పుడు అన్నిజిల్లాలలోను సమాచార కేంద్రాలుస్థాపించ నిర్ణయించినట్లాయన వెల్లడించారు.

శంకర్‌మందిర్ రోడ్డుకు సిమెంటు కాంక్రీట్

మున్సిపల్ కార్పొరేషన్‌చే 45 వేల మంజూరు

హైద్రాబాద్, అక్టో 16

శంకర్ మందిర్ నుండి జీవగూడ పశువధశాల వరకున్న రోడ్డుపై సిమెంట్ కాంక్రీటుపరచుటకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రు. 45,000 మంజూరుచేసింది.

స్థాయీసంఘ సమావేశం తిరిగి వాయిదా

ఆక్ట్రాయి కమిటీ తయారుచేసిన షెడ్యూలును చర్చించేందుకై గత శనివారంతిరిగి సమావేశమైన మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘసమావేశంమళ్ళీ వాయిదాపడింది, ఈ విషయమై చర్చించేందుకుఆగస్టులో అత్యవసరసమావేశము యేర్పాటు చేయబడి స్థాయీసంఘాన్ని తిరిగి పరిశీలించాలని కోరుతూ తీర్మానించబడినసంగతి పాఠకులకువిదితమే.

షోంబే-ఖియారీ ఒప్పందాన్ని సమితి మన్నించకపోవచ్చు

లియోపాల్డువిల్, అక్టో 16

సమితి ప్రతినిధి మహ్మదు ఖియారీ, కటాంగా అధ్యక్షుడు షోంబేమధ్య గత శుక్రవారం కొత్తగా జరిగిన యుద్ధవిరమణ ఒడంబడిక సమితి అధికారుల ఆమోదం కూడా పొందబోదని తెలుస్తున్నది.

గతమాసంలో యుద్ధప్రారంభానికి ముందున్న స్థానాలకుషోంబే కిరాయి సైనికదళాలన్నీ చేరుకోడానికి లైటు నుండి దాడిజరిగితేఈ దళాలుజవాబు చెప్పే పరిస్థితుల్లో అది ఒడంబడిక ఉల్లంఘనగా పరిగణించకపోవడానికి గల షరతుల్ని పేర్కొని కాంగోప్రభుత్వము యీ ఒడంబడికను గుర్తించనిరాకరించింది. సమితి సేనల సర్వసేనాని ఇతర ఉన్నతసైనికాధికారులు కూడా ఈఒడంబడికనువ్యతిరేకిస్తున్నారట. న్యూయార్క్‌నుండికూడాయీ ఒడంబడికకు ఆమోదంలభిస్తుందనే అభిప్రాయంపరిశీలకులువెల్లడించడంలేదు.

ఢిల్లీవర్గాల భావన

కాంగో కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచడం అవసరమనీ షోంబేకిరాయి సైనికులు రోడీషియా నుండి తిరిగి కటాంగాకు రావడానికి అంగీకరించే ఒడంబడిక జరిగిఉంటే అది తీవ్రపరిణామమేనని ఢిల్లీలోని విదేశాంగశాఖ వర్గాలు భావించాయి.

భద్రాది రామునికి గవర్నర్ అర్చన

మన హృదయాల్ని కూడా దేవాలయాలవలె పవిత్రంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉద్బోధ

భద్రాచలం, అక్టో 16

ప్రతి వ్యక్తి హృదయములోను భగవంతుడున్నాడంటారు కాబట్టి దురాలోచనలతో నిండిన హృదయాన్ని భగవానుడు సహించజాలడు కాబట్టి దేవాలయాల వలెనే హృదయాలను కూడా పరిశుభ్రముగా పవిత్రముగా ఉంచుకోవాలని గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఉద్బోధించారు.

ఖమ్మంజిల్లా పర్యటన సందర్భంగా శ్రీ సచార్ నిన్న భద్రాద్రిరామాలయాన్ని సందర్శించి శ్రీరాముని అర్చించారు. లాంచీలో ఆయన గోదావరిదాటి రాగానే దేవస్థానము వారు, ప్రజలు ఘనస్వాగతమిచ్చారు. రామాలయ పునరుద్ధరణ కార్యక్రమాల నాయన తిలకించారు. అక్కడ 200 శిల్పులకు శిక్షణ ఏర్పాటయినందుకాయన అభినందించారు. దేవస్థానము వారు శిల్పసౌందర్యము గల శ్రీరాముని విగ్రహాన్ని గవర్నర్‌కు బహూకరించారు.

గవర్నర్ శ్రీ సచార్ నిన్న కొత్తగూడెంచేరి అక్కడి పంచాయితీ సమితి సమావేశములో ప్రసంగించారు. సింగరేణి కాలరీస్ క్లబ్‌లో జరిగిన యీ సమావేశములో సమితి అధ్యక్షుడు శ్రీ కిష్టయ్య మెమోరాండము సమర్పించారు. కాలరీల జనరల్ మేనేజర్ మేజర్ గురుస్వామి స్వాగతమిచ్చారు.

తన పర్యటనల్లో ప్రజలు అనేక డిమాండ్లను తన కనందజేస్తూన్నారనీ యీ డిమాండ్లన్నీ కలిసితే మన పంచవర్ష ప్రణాళికల్ని మించిపోతుందనీ కాబట్టి ప్రజలు జాతీయ సమైక్యత, పరస్పరాదరభావం, నిజాయితీలతో కృషిచేసి సమితుల ద్వారా తమ డిమాండ్లు తీర్చుకోవాలనీ గవర్నర్ కోరారు. గతరాత్రి క్లబ్ వారు ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనల్ని కూడా ఆయన తిలకించారు.

.....

మల్యాల వద్ద హైద్రాబాద్—జగిత్యాల ఎక్స్‌ప్రెస్ బస్‌స్టాపు ఏర్పాటు

హైదరాబాదు, అక్టో 16

హైదరాబాదు-కరీంనగర్-జగిత్యాల ఎక్స్‌ప్రెస్ బస్‌రూట్‌పై మల్యాల దగ్గర ఒక క్రొత్త స్టేజి యేర్పాటు చేయబడింది రోడ్డురవాణా కార్పొరేషన్ ప్రకటించింది. ఇకపై ఎక్స్‌ప్రెస్ బస్సు మల్యాల దగ్గర కూడ ఆగుతుంది. ప్రస్తుతము హైదరాబాద్ నుండి జగిత్యాల మధ్య నడుచు ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాదు నుండి మధ్యాహ్నము 3 గంటలకు బయలుదేరి రాత్రి 9-15 గంటలకు జగిత్యాల చేరుతుంది. తిరుగు ప్రయాణములో జగిత్యాలనుండి ఉదయము 5.30 గం॥ లకు బయలుదేరి 11-45 గం॥లకు హైదరాబాదు చేరుతుంది.

బొంబాయికి ఆగాఖాన్ రాక

బొంబాయి, అక్టో 16

జూరిచ్ నుండి నేటి ఉదయం విమానంలో ఆగాఖాన్ ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పీరు అరు రోజులుంటారు.

వరంగల్ జిల్లాపరిషత్ 4వ స్థాయీసంఘ సమావేశము

పుష్టికర ఆహారోత్పత్తి పథక కార్యక్రమ పరిశీలన

వరంగల్, అక్టోబర్ 16

వరంగల్ జిల్లాపరిషత్ 4వ స్థాయీ సంఘము యీనెల 18వకతేదీన అధ్యక్షతన సమావేశమై మహబూబాబాద్ పంచాయతీసమితి 1) గ్రామాలలో అమలు పరచబడుచున్న పుష్టికర ఆహారోత్పత్తి విస్తృత పథకాన్ని సమీక్షించింది,

8 గ్రామాలలో పెరటితోటల నిమిత్తమై భూమి ఎన్నుకోబడింది. మిగతా నాలుగు గ్రామాలలో భూసేకరణ ప్రయత్నాలు జరుగుచున్నవి. శిక్షణా పథకముక్రింద కూరగాయల పండించుటలో 8 గురు ఉపాధ్యాయుల కింత వరకు శిక్షణ గరపబడింది. ప్రజా ఆరోగ్యము క్రింద ఒక మహిళకు శిక్షణ యీయబడింది ప్రజలు తీసుకొను ఆహారము సర్వే. ఆహార పదార్థాల సర్వే, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల యెంపిక తదితర కార్యక్రమాలుకూడ చురుకుగా కొనసాగింపబడుచున్నవి.

కరీంనగరులో అబ్కారీ వేలాలు

గత సంవత్సరంకన్నా ఆదాయంలో 5 లక్షల పెరుగుదల

కరీంనగర్, అక్టో 16

కరీంనగర్ జిల్లా అబ్కారీ వేలముల వల్ల 1961-62 లో రు 61.44.6 సేకరించబడినవి. వేలంవేయుట సెప్టెంబరు మాసాంతమునకు సమాప్తమైంది. ఈవేలము వలన గత సంవత్సరముకన్నా రు. 5 లక్షలు ప్రభుత్వ ఆదాయము పెరిగింది.

కామన్వెల్తు ఆర్ట్సు ఫెస్టివల్ ఒక సంవత్సరంవరకూ వాయిదా

లండన్, అక్టోబరు 16

మొదటి కామన్వెల్తు ఆర్ట్సుఫెస్టివల్ ఇక్కడ 1964 సెప్టెంబర్లో జరుపుతూ లండన్ దక్షిణ బ్యాంకు కళాకేంద్ర పునరభివృద్ధి పథకం పూర్తియవడాన్ని సూచిస్తూ ఉండాల్సిన దాన్ని ఒక సంవత్సరం తరువాత జరగాలని వాయిదా వేశారు.

(నెఫెన్)

ఎక్కువ సర్వీసు ఉంటే తక్కువ జీతాలు

ప్రభుత్వం ప్రకటించిన కొత్త పే స్కేళ్ళపై ఎన్. జి. ఓలఅసంతృప్తి

(మావిలేఖరి)

హైద్రాబాద్, అక్టో 16

రాష్ట్రప్రభుత్వము ఎన్. జి. ఓల కరువుభత్యమును మూలవేతనములో లీనంచేస్తూ ప్రకటించిన కొత్త పేస్కేళ్లు తక్కువ వేతనాలపై పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులకు ఆశా జనకంగా లేకపోయినప్పటికీ మొత్తం సిబ్బంది. సంఘటితంకావడానికి దోహదం చేసిందని రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేటి సాయంత్రం ప్రతాగిర్జీకోఠీలో జరిగినసభలో ప్రసంగిస్తూ అన్నారు.

సభకు శ్రీ టి. వి. ఆర్. కె. అవధానులు అధ్యక్షతవహించారు. జిల్లాలలోని శాఖాసంఘాల ప్రతినిధులు జంటనగరాలలోని ప్రభుత్వ కార్యాలయాలకు చెందినసిబ్బంది, దాదాపు 2 వేల మంది బహిరంగసభకు హాజరైనారు.

ప్రభుత్వానికి బహుకాలముగా నివేదిస్తున్న కోర్కెలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొత్తగా విడుదలచేసినయీ ప్రకటనను పరిశీలిస్తే ఆశించినదొకటి తటస్థించిన దొకటి అనేశాసంకలుగుతున్నదని శ్రీ శ్రీరాములుఅన్నారు.

ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను వినియోగించుకొంటూ లక్ష్యసిద్ధికొరకు క్రమపద్ధతులలో ఆందోళన సాగించుట కుపక్రమించాలని హితవు చెబుతూ ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడ్డ అంశాలను శ్రీరాములు సమీక్షించి, నిన్న జరిగిన సంస్థకార్యవర్గసమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను వివరించారు.

ప్రభుత్వం సూచించిన కొత్తజీతాల పథకం ఫలితంగా చాలామంది తమకు వచ్చే వెలసరి జీతంలో కొంతకోల్పోవటము తటస్థిస్తుందనిచెప్పి హైద్రాబాదులోని ప్రభుత్వ కాలనీలలో నివసించే 4వ తరగతి ఉద్యోగులు 8 నుంచి 15 యేండ్ల సర్వీసులో ఒక రూపాయి 2 రూపాయలు నష్టపడే అవకాశమున్నదని అదేవిధంగా యిక్కడి డైరెక్టరు కార్యాలయాలలోని అప్పర్ డివిజన్ గుమాస్తాలు 4, 5 సంవత్సరాల సర్వీసులో జీతం నుంచి ఒక రూపాయి నష్టపడగారని సీనియర్లకు జూనియర్ల స్కేలుకన్న తక్కువ స్థాయితో కొత్తస్కేలు వుటున్నదనీ అన్నారు. సర్వీసులోకి కొత్తగాచేరే వారికి ఆకర్షణంలోనే మంచి ప్రయోజనాలు లభిస్తాయని వారు పాతబడ్డ తర్వాత అవి అదృశ్యమవుతాయనీ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు వెల్లడించారు. ఈజీతాల పథకం అంతా సంతృప్తికరమైనదన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారాయన.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అసంతృప్తి

రాష్ట్ర ఉపాధ్యాయసంఘ కార్యవర్గ స్థాయీసంఘం, కూడా 14,15 తేదీలలో సమావేశమై కొత్త జీతాల స్కేళ్లనుగూర్చి ప్రభుత్వం కావించిన ప్రకటనపై ఆశాభంగాన్ని వెలుబుచ్చినది.

మొత్తంకరువుభత్యం జీతంలో సంలీనంచేయనందుకు, తెలంగాణ స్కేళ్లను విలీనీకరణ పథకంలో చేర్చనందుకు తెలంగాణా టౌన్ ముసిసిపాలిటీలకు కాంపెన్సేటరీ అలవెన్సు వర్తింపచేయనందుకు, స్థాయీసంఘం తనసిరసనను తెలియచేసినది. హైద్రాబాద్ నగరంలో పనిచేస్తూన్న ఉద్యోగులలో కొత్తగాచేరిన వారికి 7 మొదలుకొని 18 రూపాయలవరకు లాభం కలుగుచున్నది. కాని 8 మొదలుకొని 15 సంవత్సరాల సర్వీసు గలవారికి 8 రూ. లకు మించి లాభం కలుగుట లేదు.

సర్వీసు ఎక్కువైనకొద్దీ లాభము తక్కువ అవుతూపోవడం, సర్వీసుతక్కువైనకొద్దీ లాభము ఎక్కువకావడం ఈలీనీకరణపథకంయొక్క వైచిత్ర్యం అని పేర్కొనబడింది.

సెకండరీగ్రేడు (మెట్రిక్ పాసయిందు) టీచరు అంతిమ వేతనం, కొత్తస్కేలులో తగ్గిపడినట్లు కూడా స్థాయీసంఘం చూపించింది. ప్రస్తుతమున్న సెకండరీ గ్రేడు టీచరు స్కేలుయొక్క అంతిమ వేతనం 120/ రూలు కరువు భత్యం 88

(చివర పేజీ చూడుడు)

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి పదవి

బర్మాప్రతినిధి యుథాంట్ నియామకానికి అమెరికా-రష్యాల సమ్మతి

న్యూయార్కు, అక్టో 16

ఐక్యరాజ్య సమితి కార్యదర్శిగా బర్మా ప్రతినిధి యుథాంటును నియమించేందుకు రష్యా యునైటెడ్ స్టేట్సులు అంగీకరించాయని సమితిలోని యు.ఎస్. ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ నేడు ప్రకటించాడు.

టెలివిజన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ స్టీవెన్సన్ టెలివిషయాన్ని వెల్లడించారు.

యుథాంట్ బర్మా ప్రధాని దీర్ఘకాల సన్నిహిత సహచరుడు. ప్రగాఢ విశ్వాసాలు కలవాడు. కీర్తిశేషుడు హామర్షెల్డు మన్ననల పొందినవాడు.

హామర్షెల్డుపలెకాక ఈతను వివాహితుడు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వయస్సు 52 సంవత్సరాలు సమరసముగా మాట్లాడుతాడని, యెప్పుడూ పశనాభిలాషి అని అధికారులు. పత్రికా రచయితలు ఇతరులు ఈతనిపట్ల సరభిప్రాయాన్ని కలిగి ఉన్నారని స్టీవెన్సన్ తెలిపారు

యుథాంట్ తాత్కాలిక ప్రాతిపదికపైనియమింపబడుతారు. అయితే ఈతనికి ఎందరు ఉపకార్యదర్శులు ఉండాలి, వారిని ఏ యే ప్రాంతాలు లేక దేశాలనుండి ఎన్నుకోవాలి అనే అంశంపై అగ్రరాజ్యాలమధ్య ఇంకా అంగీకారం కుదరలేదు. అమెరికా వీలయినంత వరకు రష్యాతో సమన్వయానికి సిద్ధంగానే ఉన్నది. అయితే ఈ వ్యవహారం స్థాయినిమించినందు వలన జనరల్ అసెంబ్లీకి వదలబడుతున్నదని స్టీవెన్సన్ వివరించారు. వచ్చేవారం ఈప్రధాన అంశంపై అగ్రరాజ్యాలు మరింత ఏకాభిప్రాయానికి రాగల అవకాశం ఉన్నది.

.....

కాచిగూడ—మన్మాడు సెక్షన్‌పై సరాసరి రైళ్ళ రాకపోకలు

హైదరాబాదు, అక్టో 16

కాచిగూడ-మన్మాడ్ సెక్షన్‌పై అపివేయబడిన సరాసరి రైళ్ళ రాకపోకలు నేటి ఉదయము 10.30 గం॥ల నుండి ప్రారంభమైనవని ఇచటి సెంట్రల్ రైల్వే అధికారులు నేడు ప్రకటించారు. ఆశినా వంతెన క్రుంగిపోవుట వల్ల యీనెల 14 నుండి సరాసరి రాకపోకల కంతరాయము కలుగుట పాఠకులెరిగిందే.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, సెప్టెంబర్ 16

ప్రారంభం	34.75
ముగింపు	34.72

అణుశక్తితో నడిచే ఓడ

న్యూయార్క్, అక్టో 16

అణుశక్తి సంఘం, వాణిజ్యశాఖ వారుచేసిన సంయుక్త ప్రకటనప్రకారం ప్రపంచంలో కంతా ప్రథమంగా అణుశక్తిచే నడపబడే ఓడ. అమెరికాదేశపు 22 వేల టన్నుల సవాన్నాయీ నౌకాఖరుకు వచ్చేవరకు పేసుకునేందుకు సిద్ధమౌతుంది. (నెఫెన్)

మంచి సువాసనకి, రుచికి

లంసా చాకొలేట్ టీ

లాసా స్పెషల్ టీ

ఎల్లప్పుడు ఉపయోగించండి

అన్ని షాపులలోను దొరుకును

చైనా నీలగిరి టీ ఎంపోరియం

ముజంజాహీ మార్కెట్, హైదరాబాద్.

[New Standard]

కటాంగా ప్రత్యేకత

అంతమొందించే అధికారం కాంగో కేంద్ర ప్రభుత్వానికున్నదని అదౌలా

లియోపాల్డువిల్లి, అక్టో 16

కటాంగా అధ్యక్షుడు షోంబే మరియు కటాంగాలోని సమితి అధికారుల మధ్య చేసుకోబడిన ఒప్పందం షోంబే పరిస్థితిని ఇంకా బలపరస్తున్నదని కాంగో కేంద్ర ప్రభుత్వం కటాంగాను తన అధికార పరిధిలోనికి తీసుకోరావడానికి తన బలాన్ని వినియోగించే హక్కును కల్గిఉన్నదని కాంగో ప్రధాని అదౌలా ప్రకటించారు.

కటాంగా స్వపరిపాలనపై అదౌలా సమితి ప్రధానాధికారి డాక్టర్ లిన్నర్‌తో సంప్రదించారు,

.....

కాన్పూరు జిల్లాలో వరదలు, వర్షాలు

కాన్పూర్, అక్టో 16

కాన్పూర్ జిల్లాలో గడచిన వారంలో అధిక వర్షాలు నదుల్లో వచ్చిన వరదలవల్ల ఏడుగురు చనిపోయారు, 49 పశువులు మరణించాయి రెండున్నర లక్షల జనాభా వరదలు వర్షాలవల్ల నష్టపడి ది.

సిలోన్ వాణిజ్య ప్రతినిధివర్గం

ఈనెల 23 వరకు భారత ప్రభుత్వంతో సంప్రతింపులు

న్యూఢిల్లీ, అక్టో 16

ఇండియా-సిలోన్ దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించుటకై భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపడానికి సిలోన్ వాణిజ్యప్రతినిధి వర్గం సిలోన్ వాణిజ్యమంత్రి టి.బి. ఇలంగరత్నె నాయకత్వాన గతరాత్రి వచ్చింది. దీనిలో ఆరుగురు సభ్యులు కలరు. ఈ ప్రతినిధివర్గానికి పాలం విమానాశ్రయంలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె.సి. రెడ్డి ఢిల్లీలోని సిలోన్ హైకమిషనర్ సర్ రిచర్డు అలువిహారె స్వాగతంచెప్పారు. సంప్రతింపులు నేడు ప్రారంభమై ఈ నెల 23 వరకు కొనసాగుతవి. ఇక్కడి నుండి సిలోన్ వాణిజ్య ప్రతినిధివర్గం 28 వ తేదిన కలకత్తాకు వెళ్ళుతుంది. అక్కడినుండి చిత్తరంజన్, మద్రాస్‌ల మీదుగా కొలంబోకు వెళ్ళుతుంది,

.....

బిహార్ వరద బాధితుల నిధి

అహ్మదాబాదు, అక్టో 16

బిహారు వరదబాధితుల నిధికి గుజరాత్ గవర్నరు మెహిదినవాజ్‌జంగ్ రు. 2 వేల విరాళాన్ని గవర్నరు డిస్ట్రిక్టనరి గ్రాంట్ నుండి, రు. 200 వ్యక్తిగతంగానూ విరాళంగా ప్రకటించారు.

భారత రిపబ్లికన్ పార్టీ

నాగపూర్, అక్టోబరు 16

భారత రిపబ్లికన్ పార్టీ మూడవ మహాసభ నవంబర్ 25,26 తేదీలలో అలీఘర్ లో జరుగుతుంది.

4 వ సంయుక్త వారం

అధికారం, ఐశ్వర్యంఉండి కూడా మనోబలంలేని యువతికి బదర్శాలతో జీవించే వ్యక్తికి మధ్య ప్రేమస్వభావం ఎలాఉంటుంది...

శరత్‌చంద్రుని దత్తనవలను ఆధారంగా చేసుకొని తీసిన ఉత్తమచిత్రం

అవేళపూరితమైన సంభాషణలు

వీనులవిందైన సంగీతము

మధురమైన పాటలు

కవితా చిత్రాస్:

వాగ్దానం

(తెలుగు)

తా: నాగేశ్వరరావు,కృష్ణకుమారి, రేలంగి, సుమ్మతి, చలం, సూర్యకాంతం, గిరిజ

ప్యాలెస్- హైద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు:

1-00, 6-30 మరియు 9-30 గం॥

రాజేశ్వర్ రామా

కింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 6-30, 9-30 గం॥

శ్రీఫిలిమ్స్ విడుదల.

క్లవ నం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి రా 9-10 ఉషా రా 2-47 వ వ 11-31 మొ: 1-3 వరకు (శాలివాహన శకము: 25-7-1883) 17-10-1961 మంగళ వారము

"ప్రమమున నిం ద్రి య ములు లీనము లగునది నిద్రకల యనం దత్సం స్కా ర ము మి ధ్యా విషయ ప్రాప్తమగుట యప్పు డును దేహి దా సాక్షి యగున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

17 అక్టోబర్ 1961

మంగళ వారము

కమ్యూనిస్టుల ఎత్తుగడలు

—(o)—

కొద్ది రోజుల క్రిందట భారత కమ్యూనిస్టు పార్టీవారి ఎన్నికల ప్రణాళికలోని ముఖ్యాంశాలు ప్రకటించబడినవి. కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యవర్గమునకు పార్టీజాతీయ సమితికి మధ్య తలయెత్తిన విభేదాలు, భారత కమ్యూనిస్టు పార్టీలో యేర్పడిన తీవ్రమైన చీలికలు, ముఠాల వలన యింకను కొన్ని సమస్యలపైన వారు తమ విధానాలను స్పష్టీకరించలేక పోవుచున్నారు. ఇందుకునిదర్శనముగ అసమగ్రమైన ఎన్నికల ప్రణాళికనే సూచించవచ్చును. ప్రస్తుతము ప్రకటించబడిన ఎన్నికల ప్రణాళికను జాగ్రత్తగా గమనించినచో కొన్ని ప్రధానమైన విషయాలు ప్రస్ఫుటమగుచున్నవి. అందులో మొదటిది కమ్యూనిస్టుపార్టీ వారి బలహీనత; కమ్యూనిస్టు నాయకులు భారత ప్రజలలో తమ పార్టికి నిలువ నీడకూడ దొరకదన్న సత్యమును గ్రహించగలిగినారు. అందుచేతనే గడచినసంవత్సరములలోపలె రొమ్ము విరుచుకొని కాంగ్రెసుపార్టిని గద్దెనుండి దింపితాము ప్రత్యామ్నాయ ప్రభుత్వమును యేర్పాటు చేసెదమని ప్రకటించలేదు. భారత ప్రజలలో కాంగ్రెసు పార్టికిగల బలమును, కాంగ్రెసు సంస్థను యెదిరించలేమను వాస్తవమును కమ్యూనిస్టు పార్టీ యీనాటికైనను తప్పనిసరిగ గమనించవలసి వచ్చినది.

స్వాతంత్ర్యమునకు పూర్వము, స్వాతంత్ర్యము పొందినతరువాత కమ్యూనిస్టుపార్టీ పాత్రను తెలిసినవారు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికచే యెంత మాత్రమును మోసగింపబడలేదు. కమ్యూనిస్టులు దేశప్రజల అభిప్రాయములను, దేశములో వస్తున్నమార్పులను, కాలగతిని గుర్తించి తమ హృదయమును, విధానాలను, కార్యక్రమమును మార్చుకున్న జాడలు యెంత మాత్రమును కనుపించుటలేదు. కమ్యూనిస్టుపార్టీ మనస్తత్వము పాతదే, ధోరణులు పాతవే. కేవలము వ్యూహము, పథకము, ఎత్తుగడలు మాత్రము మారి భారత ప్రజానీకమును మోసగించగలమని కమ్యూనిస్టులు భావించుచున్నటుల యిప్పుడు ప్రకటించబడిన ఎన్నికల ప్రణాళికవలన విశదమగు చున్నది. ఐక్య సంఘటనలు, కాంగ్రెసు పార్టీలోని అభ్యుదయ శక్తులతో సహకరించి పనిచేయుట మొదలగునవి కమ్యూనిస్టు పార్టీవారి యెత్తుగడలు. ఈ యెత్తుగడలు ప్రాతవడి పనికిరాకుండ పోయినవి. కమ్యూనిస్టులతో ఐక్య సంఘటన నిర్మాణము ఆత్మహత్యా సదృశమను విషయము. రాజకీయ పరిజ్ఞానము గలవారందరికినిబాగుగా తెలిసిన విషయము అందువలన కమ్యూనిస్టు పార్టీవారు గత్యంతరము లేక మరొక కొత్త నినాదమును లేవదీసినారు; కాంగ్రెసుపార్టీ యొక్క సోషలిస్టు విధానాలు, కార్యక్రమము సక్రమముగా అమలు చేయబడునటుల ప్రయత్నించుటకు తమపార్టిని బలమైన ప్రతిపక్షముగా గెలిపించనలెనని వారి పన్నుగడ. ఇంతకన్న హాస్యాస్పదమగునది మరొకటుండదు. కాంగ్రెసు సంస్థ సోషలిస్టువిధానములు యీ నాటివి కావు. ఎన్నికల కొరకు కాంగ్రెసు సోషలిస్టు కార్యక్రమములను ప్రకటించలేదు. కమ్యూనిస్టు పార్టీ లేక మరొకపార్టీ ప్రేరణవలన కాంగ్రెసుపార్టీ సోషలిస్టు సమాజమును తన ధ్యేయముగా ప్రకటించలేదు. స్వాతంత్ర్యోద్యమము రోజులలోనే కాంగ్రెసు సంస్థ మహానాయకుడు, మహోన్నత ప్రజాస్వామికవాది పండిత జవహర్లాల్ నాయకత్వమున భారతదేశమునకు అవసరమైన, అనుగుణమైన సోషలిస్టు ఆర్థిక విధానాలను, కార్యక్రమమును రూపొందించినది. ఆ కార్యక్రమములు, విధానములే స్వాతంత్ర్యము లభించిన తరువాత ఆ మహనీయుని ఆధ్వర్యముననే విజయవంతముగ అమలు జరుపబడుచున్నవి. ఇక ముందుకూడ నిరాఘాటముగా యీ సోషలిస్టు కార్యక్రమ పురోగతి సాగిపోగలదు. ఈ చారిత్రక సత్యమును మరచిపోయి కమ్యూనిస్టులు తమ భయమువల్ల కాని, తమ గురుపీఠాల ప్రాబల్యమువల్ల కాని మన దేశమున సోషలిస్టు సిద్ధాంతములు అమలు జరుపబడుచున్న వనుకొనుట కేవలము వెర్రిభ్రమలు మాత్రమే నని గట్టిగా చెప్పవలెను. కాంగ్రెసు మహాసంస్థ జవహర్లాల్ నేతృత్వమున రూపొందించిన సోషలిస్టు కార్యక్రమము అర్థరహితమైన పిడిసూత్రాలపై, కాలదోషము పట్టిన సిద్ధాంతాలపై ఆధారపడిలేదు. కాంగ్రెసు సంస్థయొక్క సోషలిస్టు ఆలోచనా విధానమునకు మూలము భారతదేశము. కాంగ్రెసు సంస్థ యొక్క ధ్యేయముభారతప్రజల ప్రయోజనాలు, అభివృద్ధి. కనుక కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు సంస్థకు సోషలిస్టు విధానాలను గురించికాని, ఆ విధానాల ఆచరణను గురించికాని గుర్తింపు చేయవలసిన ప్రశ్న ఉత్పన్నము కాదు. ఇదికేవలము కమ్యూనిస్టు పార్టీవారి నిష్ప్రయోజనమైన మరొక ఎత్తుగడ. ప్రజలుయెంత మాత్రమును యిట్టి యెత్తుగడలచే మోసగింపబడజాలరు.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళికలోని మరొక ప్రధానాంశము విదేశాంగ విధానము. ప్రధాని జవహర్లాల్ చే రూపొందించబడి ప్రపంచములోని అన్ని కూటముల ప్రశంసలను పొందిన భారత విదేశాంగ విధానమును కమ్యూనిస్టుపార్టీ బలపరచుచున్నటుల చెప్పుకొనుచున్నది, రష్యా మొదలగు కమ్యూనిస్టు దేశాల ప్రయోజనాలకు, విధానాలకు అనుగుణముగ ఉన్నంతవరకే భారత కమ్యూనిస్టులు మనదేశ విదేశాంగ విధానమును బలపరచుచున్నారు. ప్రధాని జవహర్లాల్ రష్యా అణ్వస్త్ర పరీక్షలను ఖండించినప్పుడు భారత కమ్యూనిస్టులకు మన విదేశాంగ విధానము జ్ఞాపకము రాలేదు. భారత కమ్యూనిస్టులు రష్యా అణ్వస్త్ర పరీక్షలను శాంతి చర్యలుగా వర్ణించి తన్మయులైనారు. దురాక్రమణ జరిగి రెండు సంవత్సరములు గడచిన ప్పటికి కమ్యూనిస్టుచైనా సామ్రాజ్య కాంక్షను భారత కమ్యూనిస్టులు స్పష్టమైన మాటలలో ఖండించలేక పోవుతున్నారు. భారత కమ్యూనిస్టులలో కొందరు చైనా దురాక్రమణ విధానమును గట్టిగా బలపరచుచున్నటుల కూడ వార్తలు వచ్చుచున్నవి. మన భారతదేశము యొక్క సార్వభౌమాధికారమును సమగ్రతను సందేహించు దేశద్రోహస్థితికి కమ్యూనిస్టులపాత్ర దిగజారినది. కమ్యూనిస్టులకు విదేశభక్తి మెండు. దేశభక్తి కమ్యూనిస్టులకు నాస్తి. ఇట్టి పార్టీ యెన్ని యెత్తుగడలు వేసి యెన్ని నాటకాలు ఆడినప్పటికిని చైతన్యవంతులైన భారత ప్రజలు వారి వ్యూహములకు యెంత మాత్రమును లోనుగారని దృఢముగా ఉద్ఘాటించవచ్చును.

టౌన్ ప్లానింగ్‌కు ప్రత్యేక బిల్లు ముసాయిదా

రాష్ట్ర ప్రణాళికల మంత్రుల సభలో ఆమోదం

తిరువనంతపురం, అక్టో 16

నగరానికి, దేశానికి సంబంధించిన టౌన్ ప్లానింగ్ బిల్లును రూపొందించుటకై నిరుడు జరిగిన రాష్ట్ర ప్రణాళికా మంత్రుల మహాసభలో నియమించబడ్డ, ఉపసంఘం అందచేసిన ముసాయిదా యిప్పుడు యిక్కడ జరుగుతున్న ప్రణాళికల మంత్రుల మహాసభలో ఆమోదించబడినది. స్థానిక అవసరాలు, అక్కడ యెదురయ్యే పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అనువైన అభివృద్ధి పథకాలు తయారుచేయుటకు వీలుగా అవసరమయ్యే సవరణలు రూపొందించుటకై యీ ముసాయిదా బిల్లు నిరేశించబడినది. టౌన్ ప్లానింగ్ అమలుకు అవసరమయ్యే భూమిని స్వాధీనం చేసుకొనుటకై నిర్దేశించిన బిల్లు ముసాయిదా సభలో పరిశీలించబడినది. గతములో వివిధ అవసరాల నిమిత్తం భూములను కైవసం చేసుకొనుట కుపయోగపడే కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ గతంలో బిల్లును రూపొందించిన విధానావకేంద్ర ప్రాంతీయ పట్టణ ప్లానింగ్ శాఖలు ఆ మంత్రిత్వ శాఖతో సంప్రదించవలసి వచ్చినందున ప్లానింగ్ విషయములో ప్రత్యేక చట్టం తీసుకురావలసిన అవసరమేర్పడింది. ప్రతి రాష్ట్రం పట్టణ సమాజాభివృద్ధికై కనీసము ఒక పైలట్ ప్రాజెక్టును సాధ్యమైనంతత్వరలో యేర్పాటు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు మహాసభలో సూచించబడినది.

విషయ పరిశీలన చేయుటకై ఉన్నతాధికార బృందమును ప్రభుత్వం విదేశాలకు పంపాలని, శిక్షణ పొందిన టౌన్ ప్లానింగ్ అధికారులలో కొందరిని వివిధ రాష్ట్రాలకు పంపి ఆయా ప్రాంతాలకు చెందిన స్థానిక టౌన్ ప్లానింగ్ అధికార్లతో సలహాలు, సంప్రదింపులుజరిపి పరస్పరఅభిప్రాయాలను వ్యక్తం చేసుకొనే అవకాశాలను కల్పించాలని కేరళ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రతిపాదనను సభలోని ప్రతినిధులు పరిశీలించారు.

పట్టణాలలోని భూములను స్వాధీనము చేసుకొనుటకై (కేంద్ర) ప్రభుత్వము అనుసరించబోయే విధానం విషయంలో రాష్ట్ర అభిప్రాయాలను ముందు తీసుకొని వాటిని పరిశీలించాలని సభ్యులు మాచించారు.

మొదటి మహాసభలో సూచించిన సలహాలను వివిధ రాష్ట్రాలలో అమలు జరుపుట ద్వారా సాధించిన అభివృద్ధి ఫలితాలు యిప్పటి సభలో సమీక్షించబడ్డాయి. ఆంధ్ర,మద్రాసు, పంజాబు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపర్యాస, గృహనిర్మాణ, సరఫరాల శాఖలు కేంద్ర ప్రాంతీయ నగర ప్లానింగ్ సంస్థలు ప్లానింగ్ స్థాయీలకు సంబంధించిన మాన్యూళ్ళు, గైడ్లు రూపొందించి వాటిని ఖరారు చేయుటకై సంయుక్తంగా ఒక సాంకేతిక సంఘాన్ని త్వరలో నియమించాలని మహాసభలో సిఫార్సు చేయబడినది. (మహాసభ రేపు కూడ జరుప నిశ్చయించబడినది).

స్థానిక స్వపరిపాలన శాఖ కేంద్ర సంఘ సూచనలు

ఇక్కడ నిన్నటితోముగిసిన స్థానిక స్వపరిపాలన శాఖకు చెందిన కేంద్ర సంఘ సమావేశంలో స్థానిక సంస్థలకు యిచ్చే హామీల (పద్ధతిని) సవరించవలసిందని భారత ప్రభుత్వాన్ని ప్రణాళికా సంఘాన్ని అభ్యర్థించనైనది.

ముగుసీటి పారుదల పథకం లాంటి అభివృద్ధి పథకాల అమలుకై మంజూరు చేస్తున్న డబ్బు చాలటం లేదని, వీటినిమిత్తము యిచ్చే ఆర్థిక సహాయములో 2/3 వంతులు గ్రాంటు రూపంలోను మిగతాది అప్పుగాను యివ్వాలని యీ అభ్యర్థన లో సూచించబడినది. స్థానిక సంస్థలలో తక్కువ జీతాలపై పని చేసే సిబ్బందికి వేతనాలు పెంపు చేయుటకై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు యిస్తున్న ఆర్థిక సహాయాన్ని యథాతథంగా అమలుసరచవలసిందని కోరుతూ యీ సహాయాన్ని ఒకవేళ నిలుపుదల చేసే పక్షంలో కొత్తజీతాల స్కేళ్ళ ప్రకారము వారికి జీతాలు యివ్వటానికి యిబ్బంది యేర్పడుతుందని కేంద్ర ప్రభుత్వానికి స్థానిక స్వపరిపాలన శాఖ కేంద్రసంఘం తెలియచేస్తూ ఒక తీర్మానం చేసింది.

.....

చింతపల్లి బ్లాక్‌లో పదయాత్రి

దేవరకొండ, అక్టో 16

నల్గొండ జిల్లా చింతపల్లిబ్లాకువారు పాదయాత్రి ద్వారా గ్రామ ప్రజల కష్టసుఖములు స్వయముగా విచారించిరి. ఈ పాదయాత్ర బృందమునకు నాయకుడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డబ్ల్యు. పట్టాభి రాంరావు గారుబ్లాకువిస్తరణాధికారి శ్రీసయ్యద్ పఠాన్ గారు నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ వెంకట రమణప్పగారు ఆర్. డి. ఓ. మిర్యాలగూడ తహసిల్దారు దేవరకొండ మరియు మెడికల్ ఆఫీసర్ మర్రిగూడగారుకూడ ఈ పాదయాత్రిలో పాల్గొనిరి. తదితర విస్తరణాధికారులు కూడా ఈపాదయాత్రలో పాల్గొనిరి. ఈపాదయాత్రిలో యీ బృందము దాదాపు 60 మైళ్ళు ప్రయాణము కాలినడకనుచేసి సుమారు 18 గ్రామములోని ప్రజలను ముఖ్యముగా హరిజనులను కలిసికొని వారి కష్టములను అవసరములను తెలిసికొని, తగు చర్య గయికొనుటకు వాగ్దానములు చేసిరి. ప్రతి గ్రామములోను ప్రజలు ఈ పాదయాత్రి బృందమునకు ఘన స్వాగతమువొసంగిరి. ఘోరనవర్షము పడుచున్నను లెక్కచేయక ఈ బృందము 8 రోజులు యాత్రిచేసి ప్రజా సేవచేసిరి. శ్రీ ఏ. సి. సంగప్పగారు వరిశ్రమల విస్తరణాధికారి ఈ బృందమునకు గౌరయ్య కార్యదర్శిగా పని చేసి చాలా శ్రమపడిరి. బ్లాకు యస్. ఇ. ఓ. శ్రీ ఎ. హనుమంతరావు ప్రతి గ్రామములో ప్రజలకు కమ్యూనిటి డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ యొక్క అవశ్యకతను, ప్రజల బాధ్యతలను గూర్చి వివులముగా నుడివిరి. ముఖ్యమయిన నిర్మాణాత్మకమయిన పనులలో పొట్టోలతో సేకరించి వాని ప్రాముఖ్యమును గూర్చి వివులీకరించిరి.

ఇండోనేషియాకు పది మోటారు లాంచీలు

మాస్కో, అక్టో 16

ఈ మధ్య సోవియట్ దేశ నౌకాశాఖ సర్వసైన్యాధిపతి అడ్మిరల్ ఎస్.జి. గొర్షకొవ్ జకార్తాలో జరిగిన ఒక సభలో ఇండోనేషియా ప్రభుత్వానికి 10 మోటార్ లాంచీలను సోవియట్ దేశం తరపున బహూకరించారు.

అదే రోజున అధ్యక్షుడు సుకార్నో తరపున అడ్మిరల్ మార్తాదినత అడ్మిరల్ ఎస్.జి. గొర్షకోవ్‌కు "కాంబెట్ ఆర్డర్ ఆఫ్ ఇండోనేషియా రిపబ్లిక్"ను బహూకరించారు.

చైనా ప్రధానికి, అధ్యక్షునికి నేపాల్ ఆహ్వానం

హాంకాంగ్, అక్టో 16

చైనా ప్రజా రిపబ్లిక్ ప్రధాని చౌ. ఎన్. లై అధ్యక్షుడు లిసాల్ చిని నేపాల్‌నుదర్శించవలసినదిగా నేపాల్ రాజు మహేంద్ర ఆహ్వానించారు. వారు మహేంద్రఆహ్వానాన్ని అంగీకరించారు అయితే ఎప్పుడు వీరు నేపాల్‌కువచ్చేదీవారి అనుకూల్యాన్ని బట్టి తేదీల నిర్ణయిసారు.

నగరంలో పోలీసు శతాబ్ద్యుత్సవాలు

ఏర్పాటును గురించి నగర పోలీసు కమీషనరు వివరణ

హైదరాబాదు, అక్టో 16

హైదరాబాదులో యీ నెల 21, 22 తేదీలలో జరిగే పోలీసు శతాబ్ద్యుత్సవాల సందర్భంలో నిర్వహించతలచిన వివిధ కార్యక్రమాలు కొద్ది రోజులు ముందుగానే ప్రారంభించబడతాయని నగర పోలీసు కమీషనర్ శ్రీ ఎస్. పి. సాతూర్ నిన్న విలేఖరులకు తెలియచేశారు. పోలీసుశాఖ అదనపు యిన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్ ఉర్దూలో పోలీసు-పౌరసంబంధాలు అనే అంశముపయి రేడియోలో ప్రసంగించుటలో ఉత్సవాలు ప్రారంభమై 22 వ తేదీ ఉదయము హైదరాబాదు రేడియో స్టేషన్ నుంచి ప్రసారమయ్యే వార్తా వాహినితో సమాప్తమవుతాయని ఆయన పేర్కొన్నారు.

21వ తేదీ నిర్వహించబడే కార్యక్రమాలలో చెప్పుకోతగ్గవి చార్మినార్ ప్రాంతమునుంచి బయలుదేరే ఊరేగింపు, పోలీసు స్టేడియములో రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ అధ్యక్షతన జరిగే బహిరంగ సభ అని నగర్ పోలీసు కమీషనర్ చెప్పారు. నిజాం కళాశాలలోని సాలార్ జంగ్ హాలులోజరిగే వక్తృత్వ పోటీ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తారని ఆయన వెల్లడించారు.

పోలీసు కుక్కలకు శిక్షణ

రెండు కుక్కలను తెప్పించి నేరాల కూపీయీయుటలో శిక్షణ యివ్వబడుచున్నదని యీ శిక్షణ పూర్తిఅయిన తర్వాత వాటిని నేరాలు దర్యాప్తు చేయుటకై ఉపయోగించటం జరుగుతుందని నగరపోలీసు కమీషనర్ శ్రీ సాతూర్ పత్రికా ప్రతినిధులతో అన్నారు. నేరాలు చేసి పట్టుబడకుండా పారిపోయి లేక అజ్ఞాతవాసం చేసే నేరస్తులను పట్టుకొనడానికయి పోలీసు కుక్కలు నియోగించబడతాయని ఆయన వివరించారు.

నగరంలో నేరాలు తగ్గు ముఖం

జంటనగరాలలో అన్ని రకాల నేరాలు తగ్గు ముఖము పట్టాయని స్థానిక పోలీసు కమీషనర్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

1959 జనవరి-సెప్టెంబరు మాసాల మధ్య రిజిస్టరు అయిన నేరాల సంఖ్య 1627 అని, క్రిందటి సంవత్సరము ఆదే కాలములో నమోదయిన నేరాల సంఖ్య 2585 అని యీ సంవత్సరము నమోదయిన వాటి సంఖ్య 1,640అని ఆయన పేర్కొంటూ దర్యాప్తు చేసిన నేరాల సంఖ్య 62.5 శాతానికి పెరిగిందన్నారు.

సంఘ విద్రోహశక్తుల వేట సాగించుటకయి రాత్రిళ్ళు పోలీసు గస్తీలు నిర్వహించ బడుతున్నాయని ఆయన చెప్పారు.

...—

అస్సాం కొండ ప్రాంతాల నాయకుల సభ

ఈనెల 24న ప్రదర్శనలు జరుపడానికి నిర్ణయం

షిల్లాంగ్, అక్టో 16

అస్సాంలోని కొండ ప్రాంతాలకై ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్న కొండ ప్రాంతాల నాయకుల సభ ఈనెల 24న తమడిమాండ్లను బలపరుస్తూ అస్సాం అంతటా ప్రదర్శనల జరుపుటకు ఉద్దేశిస్తున్నారు.

ఈప్రదర్శనలు ఊరేగింపుల రూపంలోను షిల్లాంగ్‌లో సాధారణ సమ్మె రూపంలోను ఉంటాయి. కొండజిల్లాల ప్రతినిధులు వివిధ ప్రభుత్వ సంస్థల నుండి రాజీనామాఇవ్వాల్సిఉంటుంది.

అస్సాంకొండప్రాంతాల ప్రతినిధుల సభ నిర్ణయాన్ని అనుసరించి అస్సాం శాసనసభలో ఈ ప్రాంతాల నుండి ఎన్నికయిన 15 మంది శాసనసభ్యులలో ఆరుగురు ఈనెల 24వ తేదీనుండి అమలులోనికి వచ్చేలా తమ శాసన సభ సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చారు.

...—

తూర్పు ఆఫ్రికా ఐక్యమవాలి

జోమో కెన్యాటా ఆకాంక్ష

దారుస్సలామ్, అక్టో 16

తూర్పు ఆఫ్రికా మొదట ఐక్యమై ఒక ఫెడరేషన్‌గా రూపొందాలని ఆ తర్వాత పూర్తి ఆఫ్రికాను ఏకం చేయడానికితానుప్రయత్నించగలననికెన్యా జాతీయనాయకుడు జోమో కెన్యాటా నేడు పేర్కొన్నారు.

ఆఫ్రికన్ ప్రజలు తమ జానిసశృంఖలాల తెంపుకొని సామ్రాజ్యవాదాని నిర్మూలించవలసినసమయం ఆసన్నమైందన్నారు వీరు.

1960 ఉత్తమచిత్రంగా 'మొగలే ఆజం' ఎన్నిక

రాష్ట్ర సినీజర్నలిస్టుల సంస్థచే వచ్చేనెలలో బహుమతి ప్రదానం

హైద్రాబాద్, అక్టో 16

రాష్ట్ర సినీరచయితల సంస్థ 1960 సంవత్సరానికి ఉత్తమ చలనచిత్రంగా మొఘలే ఆజం చిత్రాన్ని యెన్నిక చేసింది. ఇంకా వివిధ శాఖలలో యీ క్రింది వారినిఉత్తములుగాపేర్కొన్నది. ఉత్తమ దర్శకుడు కే. ఆసిఫ్ (మొఘలే ఆజం) ఉత్తమ నాయకుడుదేవ్ ఆనంద్ (కాలా బజారు) నాయిక: మీనా కుమారి (దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి), విలన్:ప్రాణ్ (జేవకూఫ్) వ్యాంప్ నిషి (ఢిల్లీ జక్షన్) హాస్యం పటుడుజానీవాకర్ (చౌధ్వీంకాచాంద్) సహాయనటుడు: రెహమాన్ (చౌధ్వీంకా చాంద్) సహాయనటి: ఆశాపరేఖ్ (ఘూంఘట్) క్యారెక్టర్ యాక్టర్: ఓంప్రకాశ్ (పతంగ్) క్యారెక్టర్ యాక్ట్రెస్: లలితా పావర్ (అంచల్) సంగీత దర్శకుడు: శంకర్ జైకిషన్ (దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి) పాటల రచయిత: షకీల్ బదయూని (మొఘలే ఆజం) కథా రచయిత:- ఆక్తార్ - ఉల్ - ఇమాన్ (కల్పన) సంభాషణల రచయిత: అమన్ భృతులు (మొఘలే ఆజం) నేపథ్య గాయకుడు: రఫీ (బర్సాత్ కీ రాత్). నేపథ్యగాయని లతా మంగేష్కర్ (దిల్ అప్నా) ఛాయాగ్రాహకుడు: ఆర్.టి. మాథూర్, (మొఘలే ఆజం) కళాదర్శకుడు: ఎం. కె సయ్యద్ (మొఘలే ఆజం) దుస్తులు జగ్గి (మొఘలే ఆజం) బాలతారా:అజీత్ (మాసూం) నూతన నటుడు: జాయ్ ముఖర్జీ [లా ఇన్ సిమ్‌లా]నూతననటి సయిదాఖాన్ (అప్నాహోత్ జగన్నాథ్) వాద్యకారుడు: వాన్ ప్లే.

వీరందరికి అవార్డులు మెరిట్ సర్టిఫికెట్లు వచ్చేనెల 18న జరిగే ప్రత్యేక సదస్సులో అందచేయబడతాయనిసంస్థ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. హాజికి ఒక ప్రకటన చేశారు.

హిందీచలనచిత్ర పాటలపోటీ

శాంతిఆర్ట్సు అకాడమీ ఆధ్వర్యాన వచ్చేనెల మొదటి వారములో హిందీ చలనచిత్రాల పాటలపోటీ కార్యక్రమం యిక్కడ నిర్వహించబడుతుందనితెలుస్తున్నది. యీపోటీలోపాల్గొనగోరువారు యీ నెల 25 వ తేదీ లోపల ఉస్మాన్‌గంజ్‌లోని సంస్థకార్యాలయానికి దరఖాస్తులు పంపాలని శాంతి ఆర్ట్సు అకాడమీ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు.

నేపాల్ - చైనా స్నేహ సంబంధాలు

బలపడాలనిమహేంద్రలి షాచీల ఆకాంక్ష

పెకింగ్, అక్టో 16

నేపాల్ రాజు మహేంద్ర చైనా పర్యటనను పూర్తి చేసుకున్న సందర్భములో ఇవ్వబడిన విందుల్లో విందు యందు చైనాప్రజారిపబ్లిక్ అధ్యక్షులు లిసాల్ చీ నేపాల్ రాజు మహేంద్ర ఉభయదేశాల స్నేహసంబంధాలు పెంపొందించాల్సిన ఆవశ్యకతను వివరించారు.

ఉభయదేశాలమధ్య స్నేహ సంబంధాలు అతిపురాతన కాలముగాఉన్నాయని ఇప్పుడు సరిహద్దు మరియు మిత్రత్వ ఒప్పందం కుదిరినందున ఈ సంబంధాలు మరింత బలపడగలవని వీరు ఉభయులు ఆశించారు.

నెహ్రూరాకసందర్భంలో కెన్నడీ ఏర్పాట్లు

న్యూయార్క్, అక్టోబర్ 16

ప్రధాని నెహ్రూ వచ్చే నెల ఇక్కడికి వచ్చినప్పుడు యు. ఎస్. అధ్యక్షులు కెన్నడీ తమ స్వస్థలానికి భారత ప్రధానిని తీసుకోవెళ్ళి సంప్రదించగలరని తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ నవంబర్ 6 వ తేదిన ఇక్కడికి వస్తారు. వారితో కెన్నడీ ప్రపంచసమస్యల తుణ్ణంగా చర్చించదలుస్తున్నారు.

రు. 60 వేల గడియారపు గొలుసులు

పోర్చుగీస్ స్థావరంనుండి దొంగరవాణా

సూరత్, అక్టోబర్ 16

పోర్చుగీస్ స్థావరం డామన్ నుండి దొంగచాటుగా తేబడిన గడియారము గొలుసులు 4 వేలు వీని విలువ రు. 60 వేలకు ఉంటుంది ఇక్కడ పట్టుబడినవి. ఇవి ఇక్కడికి సమీపములో ఉన్న ఉద్వాడాలో ఒక వరిచేనువద్ద దొరికాయి.

ఉపరాష్ట్రపతి బుడాపెస్ట్ చేరిక

బుడాపెస్టు, అక్టో 16

హంగెరి నెదర్లాండ్స్ పశ్చిమ జర్మనీలలో పదిరోజులు పర్యటించడానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న కైరో కు చేరుకొని అక్కడినుండి బుడాపెస్టుకు నేడువచ్చారు

మేయరు నగర పర్యటనకు రోజుకు 9 లీటర్ల పెట్రోలు మంజూరు

కార్పొరేషన్ స్థాయీ సంఘంచే

హైద్రాబాద్, అక్టోబరు 16

మేయర్ వినియోగార్థం రోజుకు 9 లీటర్ల పెట్రోలును మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం మొన్న మంజూరు చేసిందని తెలుస్తున్నది.

జంటనగరాల మునిసిపల్ కార్పొరేషన్లు విలీనము చేయడముతో తాను ఎప్పుడూ నగర పర్యటన చేయవలసిన అవసరమేర్పడిన యీ కారణాన పెట్రోలు కోటాను మంజూరు చేయవలసిందని స్థాయీసంఘాన్ని మేయర్ కోరారు,

ప్రతి నెల రూ. 250లు ప్రయాణభత్యము ఒక కారును మేయర్‌కు కార్పొరేషన్ యిచ్చింది. కారుకు అయ్యే పెట్రోలు ఖర్చును ఇంతవరకు భరించుటలేదు.

గతంలో మేయర్‌కు రూ.150లు టి. ఏ. ఒక కారును పెట్రోలుఖర్చులు లేకుండ

హైదరాబాదు-ఎ

బుధవారం అక్టోబర్ 18

సూర్యోదయం: మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, నవగ్రహ మంగళ శ్లోకం, 6-35 భక్తిరంజని: దేవీస్తుతి నవరాత్రి ప్రత్యేక కార్యక్రమము శ్యామశాస్త్రి దేవీ కీర్తనలు, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె॥ వా॥ 7-15 ఎస్. రాధ, ఎస్. నాగలక్ష్మి, 7-45 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 8-00 అం॥వా॥, 8-15 హిం॥వా॥, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ అసావేరి, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 బడేగులాం అలీఖాన్: ఖయాల్, తుమ్రీ, 1-50 తె॥వా॥, 2-00 హైదరాబాదు వివలె, 2-10 ఉ॥వా॥, 2-20 హైద్రాబాదు వివలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె॥వా॥, 7-15 ఆదాన్ ప్రదాన్: దుర్గాసప్తశతి, వి. రామమూర్తి "రేణు", 7-30 శ్రోతలు కోరినపాటలు, 8-00 మహిషాసురమర్దిని నాటిక (మదరాసునుండి రిలే), 8-30 బకర్ హుస్సేన్ ఖాన్: సితార్, 9-00 అం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 (ఢిల్లీనుండి రిలే), 9-45 కర్ణాటక సంగీత కచేరి ద్వారం వెంకటస్వామి నాయుడు: వయోలిన్ వెల్లూర్ రామభద్రన్: మృదంగము ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు: ఘటం, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 ఎస్. రాధ, ఎస్. నాగలక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 సంగీత నాటక గీతాలు కోకిల, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ, సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాదు వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం॥వా॥, 8-15 హిం॥వా॥ 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే), 1-30 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి, 1-50 తె॥వా॥ 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 లొమ్మరిల్లు పాటలు, 7-45 భక్తిగీతాలు, 8-00 మహిషాసుర మర్దిని నాటిక (మదరాసునుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 9-00 అం॥వా॥, 9-15 భక్తిగీతాలు, 9-30 ఆంగ్లములో 9-45 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

భక్తమీరాబాయ్ బొమ్మ

లేబర్ పార్టీ యువజనోద్యమానికి బహుమతి

లండన్, అక్టోబర్ 16

17వ శతాబ్దపు భారతీయ కవయిత్రి మీరాబాయ్ బొమ్మను బ్లాక్‌పూల్‌లో బ్రిటిష్ లేబర్ పార్టీ వార్షిక సభలలో ఆపార్టీ శాలూకు యువజనోద్యమానికి ఇమహూకరించినారు. చేతితో చెక్కిన బొమ్మ అది ఎనిమిది అంగుళాలుంటుంది. భారతయువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. వి. రెడ్డి తమ సంఘము తరపున ఆబొమ్మను బ్రిటిష్ లేబర్ పార్టీ యువజనోద్యమానికి ఇచ్చినారు వారితోపాటు కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. సి. జార్జి, మహారాష్ట్ర ప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతం, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సభ్యురాలు కుమారి జానకిబాయ్ కూడా సభలకు హాజరైనారు. ఈనలుగురూ బ్రిటన్‌లో నెలరోజులు పర్యటించుచున్న సంగతి తెలిసినదే. మీరాబాయ్ కవిత శాంతి సద్భావాలను ప్రబోధించుచున్నది కనుక సద్భావ చిహ్నంగా మీరాబాయ్ బొమ్మను బహూకరించడము సమంజసమని భావించినామన్నారు శ్రీ రెడ్డి.

వజ్రాన్ని నరికేందుకు నూతన విధానం

లండన్, అక్టోబర్ 16

500 ఏండ్లుగా లేని ఒక క్రొత్తవజ్రాల్ని ఖండించేవిధానంద్వారా తయారు చెయ్యబడ్డ జెమ్ వజ్రాలు యిక్కడ చూపించ బడ్డాయి. బ్రిటిషు వాళ్ళు కనిపెట్టిన యీ పద్ధతి ఇప్పుడుచాలా దేశాల్లో వాడుకలో ఉంది. ఇది తయారయేందుకు 12 సంవత్సరాలు పట్టింది. ఇది నగల పరిశ్రమలో ఒక మాతన యుగాన్ని సృష్టిస్తుందనుకుంటున్నారు. (నెఫెన్)

ఆఫ్రికా, ఆసియా దేశస్థుల నిష్క్రమణకు తూర్పుజర్మనీ అడ్డుపెడుతుందా?

బెర్లిన్, అక్టోబర్ 16

ప్రస్తుతముఉన్న పరిస్థితుల్లో తూర్పు జర్మనీ ప్రభుత్వము దేముకలోని అనేకులు ఆసియా, ఆఫ్రికా దేశాలకు సంబంధించిన విద్యార్థులు దేశాన్ని వదిలి పెట్టేందుకు అవరోధాలు, కష్టాలు కలిగిస్తున్నదని వార్తలు తెలియవచ్చాయి ఆ విద్యార్థుల తేదేశాల వారో ఆ దేశ ప్రభుత్వాల వద్ద నుంచి వాళ్ళు వెళ్ళిపోయేందుకు కోరికలు రావాలంటున్నది తూర్పు జర్మనీ ప్రభుత్వము అని వార్తలు. అలా వాళ్ళు కోరారంటే వాళ్లు తూర్పుజర్మనీ ప్రభుత్వాన్ని గుర్తిస్తున్నారని అర్థము ఈ ప్రభుత్వము పర్మిట్ లేకుండా వీళ్ళు దేశము వదలడము అసంభవము. స్థానిక పోలీసుల అనుమతిలేందే వీళ్ళు విశ్వవిద్యాలయ ఆవరణాన్ని వదలరాదని ఆజ్ఞాపించినట్లు యిక్కడి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ప్రతిక్షణము రహస్యపోలీసులు విద్యార్థులను కాస్తున్నారనీ యిటీవల తూర్పుమండలము నుంచి పశ్చిమ బెర్లిన్‌కు వచ్చిన అరబ్ దేశపు రాజకీయ తంత్రజ్ఞుడు చెప్పాడు. "స్థానికముగాఉన్న జర్మనీ ప్రజలతో విద్యార్థుల్ని కలిసిమెలిసి తిరగనివ్వడములేదు. వాళ్ళని వేరే ఒక ఎవరితో సంబంధములేని ప్రదేశములో ఉంచారనీ, వీళ్ళని ప్రజలతో కలువనిస్తే కమ్యూనిజానికి వ్యతిరేకమైన భావాల్ని ప్రచారం చేస్తారేమోనని కమ్యూనిస్టుల భయము" అని అన్నాడీయన. విద్యార్థులకు తమ యిండ్లనుంచి వచ్చే పార్సెళ్ళు ఇవన్నీ రహస్యపోలీసులు పరీక్షిస్తారు. వీళ్ళకు వార్తాపత్రికలు, యితర ప్రచురణలు తమ దేశాల్నించి రావడానికి కూడా అడ్డుపెట్టారు. బెర్లిన్‌లోని టెక్నికల్ యూనియన్ స్కూల్‌లో చదివే ఆఫ్రికా విద్యార్థి ఒకతన్ని పశ్చిమ బెర్లిన్ రేడియో విభాగాన్ని పరిరిరాచారు. దీనికి కారణము ఆఫ్రికాలోని విద్యార్థులు ఒక చర్చలో కమ్యూనిస్టులు సరిహద్దు నిర్ణయించడాన్ని నిశితముగా విమర్శించడము.

(ఏ ఏ ఎన్ ఎస్)

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి వద్దకు మోమిన్ మహాసభ సభ్యుల రాయబారం

హైదరాబాదు, అక్టోబర్ 16

మోమిన్ మహాసభ అధ్యక్షుడు, సభ్యులు నిన్న కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీజాఫర్ ఖాయ్‌ని "లేక్‌వ్యూ" అతిథిగృహములో కల్సుకొని ముస్లింలలో వెనుకబడినవర్గాల వారి పరిస్థితులను గురించిన అంశాలను వివరిస్తూ ఒక మెమోరాండాన్ని అందజేశారు నివేదికలోని విషయాలను పరిశీలించగలమని రాయబారంవచ్చిన ప్రతినిధులతో కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి చెప్పారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ వైశ్య యువజన సంఘం

వచ్చే సంవత్సరానికై నూతన కార్య నిర్వాహక వర్గం

హైద్రాబాదు, అక్టోబరు 16

నిన్న ప్రకాశగిర్జీ కోటిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వైశ్యయువజన సంఘ సర్వసభ్య సమావేశంలో వచ్చే సంవత్సరానికైతె ఈ దిగువ కార్య నిర్వాహక వర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ కొండా నారాయణ ఎమ్. ఎల్. సి. (బెంగ్లూర్); ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎస్. రోగోజి (గుల్బర్గా); కె. పర్మయ్య (హైద్రాబాదు), కె.వి. స్వామిగుప్త (హైద్రాబాదు), ఎస్. ఆర్. గుప్త (హైద్రాబాదు); ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. సి. గుప్త (హైద్రాబాద్); కార్యదర్శులు: శ్రీయుతులు వి. విఠలరావు (నిజామాబాదు); ఎమ్. సి. చంద్రశేఖర్ గుప్త, జి.ఎస్. గంటోజి (గుల్బర్గా); కోశాధికారి: శ్రీ టి. జగదీశ్వర్ గుప్త.

19 సభ్యులతోగూడిన వర్కింగ్ కమిటీగూడ ఎన్నుకోబడింది. శ్రీయుతులు విశేషయ్య, పి గోపాలకృష్ణ శెట్టి (మైసూరు) పోషకులుగా ఎన్నుకోబడ్డారు.

ఉస్మానియా స్నాతకోత్సవం

డిసెంబర్ మూడవ వారంలో జరుగుతుందని కంట్రోలర్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 16

1961 మార్చి మరియు సెప్టెంబర్ పరీక్షలలో ఉత్తీర్ణులయిన ఉస్మానియా పట్టభద్రులకు స్నాతకోత్సవము వచ్చే డిసెంబర్ మూడవ వారములో నిర్వహింపబడుతుంది. స్నాతకోత్సవము యే తేదీన జరిగేది తర్వాత ప్రకటింపబడుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఒక పత్రికా ప్రకటన గావించారు.

స్నాతకోత్సవములో పాల్గొను పట్టభద్రులు నిర్ణీత ఫారములను నింపిరు. 5 స్నాతకోత్సవ శుల్కముతో సహా 1961 నవంబర్ 18 వరకు విశ్వవిద్యాలయ పరీక్షా విభాగములో సమర్పించాల్సివుంది. ఆ తర్వాత 1961 నవంబర్ 25 వరకు రోజూ ఒక రూపాయి ప్రకారం అపరాధ శుల్కం చెల్లించి ఫారాలను సమర్పించవచ్చు. దరఖాస్తు ఫారాలు ఉస్మానియా విశ్వవిద్యాలయము ముద్రణశాల మేనేజర్ నుండి 50 నయాపైసలు చెల్లించి పొందవచ్చును. 50 నయాపైసలు మనియార్డరు చేసి స్వీయవత్తాతో కూడిన కవరును పంపి కూడ ఫారాలను పొందవచ్చును.

1961కి పూర్వము ఉత్తీర్ణులయిన పట్టభద్రులు డిసెంబర్ స్నాతకోత్సవానికి అర్హులుగా పరిగణింపబడరు. కనుక వారు రు. 15 చెల్లించి పట్టములను పొందవలసివుంటుంది. ఈ విషయంలో కూడ నిర్ణీత ఫారాలను ముద్రణశాల మేనేజరు నుండి పొందవచ్చును.

బ్రిటన్‌లో ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖాధికారి పర్యటన

ఆస్పత్రుల నిర్వహణ తీరు పరిశీలన

లండన్, అక్టోబర్ 13

రెల్ ఫాస్టులోని క్వీన్సు యూనివర్సిటీ మెడికల్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టర్ డా॥ కె.ఎన్. రావు ఈమధ్య ప్రసంగించారు ఆరోగ్య సౌకర్యాల విషయములో అంతర్జాతీయ సహకారం ప్రాముఖ్యమును వివరించారు.

డా॥ రావు బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సౌకర్యంతో బ్రిటన్‌లో ఆరు వారములు పర్యటిస్తున్నారు. ఆస్పత్రుల నిర్మాణం, నిర్వహణ తీరులనూ అండర్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ పరిశోధన తరగతులనూ పరిశీలించు తున్నారు.

లండన్‌లోని రాయల్ నేషనల్ ఆర్థోపెడిక్ హాస్పిటల్, ఇన్‌స్టిట్యూటాప్ ఆర్థోపెడిక్స్‌కూ 1963 లో హైదరాబాదులో ఏర్పాటయ్యే నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కూ సంబంధ మేర్పరచడం డా॥ రావు పర్యటన లక్ష్యాలలో ఒకటి.

ఎడింబరో, లివర్‌పూల్‌లలోని ఆర్థోపెడిక్ సంస్థలను కూడా చూస్తారు. డా॥ రావు తమ రాష్ట్రానికి అవసరమయ్యే పరికరాలను బ్రిటన్‌లో సంతరించి ఉద్యోగులకు బ్రిటన్‌లోని ఆస్పత్రులలో శిక్షణ ఇప్పించేందుకుగల అవకాశములను పరిశీలించుతారు.

డా॥ రావు పర్యటనాలు లండన్‌లో కూడా ఏర్పాటయినవి. అక్టోబరు 26 వ తేదీన జెనీవాకు వెళ్ళి ప్రపంచ ఆరోగ్యసంస్థ అధికారులతో సమాలోచనలు జరుపుతారు.

ప్రధాని శ్రీనెహ్రూకు శ్రీ గోరా లేఖ

పాదయాత్ర సందర్భంలో

నాగపూరు, అక్టో 16

సేవాగ్రామంనుంచి అక్టోబరు 8న బయల్దేరి, మంత్రుల ఆడంబరాలు, శాసనసభలలోను, పార్లమెంటులోను అమలులోనున్న పార్టీ బ్లాకులు, విప్లవుల అచారానికి వ్యతిరేకముగా ఢిల్లీలో సత్యాగ్రహం చేయుటకు, పదయాత్రగా వెళుతున్న శ్రీగోరా వారి దళం నిన్న ఉదయం ఇక్కడికివచ్చారు. సెప్టెంబర్ 8న గోరాగారు ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖను యీనెల 2న పత్రికలకు విడుదలచేశారు. దానిలో ఈ క్రింది విషయాలు పేర్కొనబడ్డాయి.

"ఈమధ్య ప్రజలలో పెంపొందుచున్న విచ్ఛిన్నకర ధోరణులకూ, జాతీయ నిర్మాణ కార్యాల యెడల కూడా పెరుగుచున్న తూష్ణీంభావమునకు కారణము ప్రభుత్వమును పార్టీతోను, ఆడంబరములతోను ముడిపెట్టి ఉంచటమేమని స్పష్టముగా కనబడుచున్నది. జాతికంతకూ నాయకులుగా భావించబడుతూన్న శ్రీనెహ్రూ ఒక పార్టీకి నాయకులుగా మాత్రమే వ్యవహరిస్తున్నందుకు ఆయన విచారం వెలిబుచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు సామాన్యప్రజల సేవలోనే నిమగ్నము కాగలరని ఆశించగా వారు పదవుల పంపకపు తగాదాలలోనే మునిగిపోయారు. అందుచేత సహజముగానే ప్రజలు నిరుత్సాహపడుతున్నారు. రాజకీయ పార్టీలు, ప్రజలలోని ఈ అసంతృప్తిని అధికార రాజకీయములకు వినియోగిస్తున్నాయి. దీనినసరించే ఇతర అనర్థములుకూడ కలుగుచున్నవి. ఆడంబరములు, పార్టీ బంధములనుండి ప్రభుత్వమును విముక్తి చేయటమే ఈ దుస్థితి నుంచి బయటపడుటకు మార్గము.

బహుశః మీరూ ఇదే విధముగ భావిస్తూ ఉండవచ్చును- అఖిలపక్ష సమావేశములను మీరు పిలిపించుట, ఆడంబరములు, అధికఖర్చులు తగ్గించుమని కాంగ్రెసు వాదులకు ఉపదేశించుట యీదిశను సూచిస్తున్నది.

పిలయితే భావప్రచారము నచ్చచెప్పుటద్వారా అవసరమయితే సత్యాగ్రహ పద్ధతిద్వారా ప్రజాభిప్రాయమును ప్రభుత్వ విధానమును నిరాడంబరముతోకూడిన పార్టీ రాహిత్యము వైపు మరల్చుటకీ ఉద్యమము తలపెట్టి సత్యాగ్రహ సమాజమేర్పాటు చేయబడినది. వివిధ రాజకీయ వర్గాలబంధాలను, జండాలేని కర్రిలతో కలిసి కట్టగాకట్టుట పక్షరహిత స్వభావానికి చిహ్నమని శ్రీగోరాపేర్కొన్నారు. ఈలక్ష్య సాధనకయి తామీనెల 8న సేవాగ్రామంనుంచి ఢిల్లీకి పాదయాత్రి చేయ సంకల్పించినట్లు ఆయన లేఖలో తెలియచేశారు.

త్రోవ మధ్యలో తమ ఆశయాల పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించుకుంటూ 1962 జనవరినాటికి ఢిల్లీ చేరాలని ఆశిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఉత్తర మలయాలో హిందూ శిథిలాలు

కౌలాలంపూర్, అక్టో 16 (ఎ. ఎ. ఎన్. ఎస్.)

సుమారు వెయ్యేండ్ల నాటివి హిందూమతానికి సంబంధించిన శిథిలాలు కొన్నియిక్కడ కనుగొనబడ్డాయి.

మలయాలో చుంబనాలపై నిషేధం

ప్రస్తుతం బ్రిటన్‌లో అనేక ప్రథమ చికిత్సాసంస్థలు ఆమోదించిన పద్ధతి- నోటితోనోరుపెట్టి ముద్దుపెట్టుకోవడం కనీసం ప్రస్తుత కాలంలో అనుభవించడానికి వీలులేదు. మలయాలోని రెడ్ క్రాస్ అధికారులు, సెయింట్ జాన్ అంబులెన్స్‌వాళ్ళు ఈకృత్రిమమయిన శ్వాసకల్పించేపద్ధతి ఆసియాలో కుదురదన్నారు. (ఏ. ఎ. ఎన్. ఎస్)

మొక్కలకుపట్టే చీడ

చంపటానికి వైరస్ ఉపయోగం

తాష్కెంట్, అక్టో 16

మొక్కలకుపట్టే చీడనుచంపటానికి వైరస్‌ను ఉపయోగించటానికి ఉజ్బెక్ విజ్ఞానశాస్త్రవేత్తలు పూనుకొంటున్నారు. జాతీయ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకుచెందిన వృక్ష విజ్ఞానశాస్త్రసంస్థ జరిపిన ఒకప్రయోగంలో వైరస్‌తో చీడపుగగులను యెలా సంహరించవచ్చునో చూపబడింది.

పట్టుపురుగులకు ఆహారంగా వేసే మల్బరీచెట్టు ఆకుకు చీడపట్టినప్పుడు వైరస్‌ను ఉపయోగించి ఆచీడనుచంపటం జరిగింది.

చీడనునిర్మూలించటానికి వైరస్‌ను ఉపయోగించే పద్ధతి ఉష్ణదేశాలలో బాగా ఉపయోగకరంగా ఉంటుందని ఉజ్బెక్ జంతు శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

మెర్చంట్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, అక్టోబర్ 16
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	58-00 61-50
గుజ్జులు	61 50 64.00
నెం. 19 నెంబర్లు	58 00 62-00
దొడ్డు బియ్యం	56-50 57-00
గర్కలు	54-00 56-00
నానకరాలు	57.00 62-50
బంగారుతీగెలు	66-00 68-00
గొట్టెబియ్యం	49-00 51-00
24 నెంబర్లు	66-00 68-00
ఎస్. కె. సి. బియ్యం	66-00 67-50
కొత్తసాంబర్లు	69-00 77-50
పాతసాంబర్లు	69-00 78-50
కుసుమ బియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	28-00 30-00
చట్టిజొన్నలు	32-00 36-20
తెల్లజొన్నలు	37-00 40-00
పసుపు	118-00 120-00
కందులు పెద్దవి	42-00 45-00
కందులు చిన్నవి	34-00 36-00
మినుములు	51-00 54-00
సెనగలు	43-00 47-00
పెసలు	36-00 40-00
వులవలు	32-00 32.80
తెల్లం	26-00 39-00
మిరపకాయలు	95-00 150-00
చింతపండు	65-00 100-00
వుల్లిగడ్డ	30-00 44-50
యెల్లిగడ్డ	88-00 99-50
తెల్ల నువ్వులు	99-00 109-00
ఆముదాలు	63-00 68-50
ధనియాలు	59.00 67-00
కుసుమలు	41-00 43-00
యిలాతివల్కు పెద్దది	104-00 110-00
యిలాతికాయసం॥కి	58-00 74-00
బన్సి గోధుమలు	54.00 61-00
శర్బతి గోధుమలు	47-00 52-00
పత్తిగింజలు	28-00 33-00
కందిపప్పు పెద్దది	58 00 60-50
కందిపప్పు చిన్నది	51-00 52.50
సెనగపప్పు	48-00 54-00
మినుపపప్పు	73-00 75-00
పెసరపప్పు	53-00 55-50
వల్కునూనె 10 కిలో	18-25 18 37
కల్నిపిండి	24-00 24-25
ఆనములు	37-0-0 42-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

కాస్పియన్ సముద్రం

7 కిలోమీటర్లలోతు బావిత్రవ్వకం

మాస్కో, అక్టో 16

కాస్పియన్ సముద్రంలో 7 కిలోమీటర్ల లోతుబావికి డ్రిల్లింగు ప్రారంభమయింది. ఈ సంవత్సరాంతంలోగా మొదటి వెయ్యి మీటర్ల లోతు డ్రిల్లు చేయబడుతుంది. 1965 పూర్తి అయ్యేలోగా సోవియట్ దేశంలో డ్రిల్లు చేయబడబోయే మూడు 7 కిలో మీటర్లలోతు బావుల్లో కాస్పియన్ సముద్రంలో డ్రిల్లు చేయబడుతున్నది ఒకటి. కాస్పియన్ సముద్రం క్రింద బ్రహ్మాండమైన నూనె గనులు ఉన్నాయని సోవియట్ శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ మాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ సన్మానసభ

చిత్తూరు, అక్టోబర్ 16

19-10-61 గురువారము విజయదశమి శుభదినమున గానకళాప్రపూర్ణ శ్రీమాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గారి సన్మాన మహోత్సవసభ చిత్తూరు శ్రీ జీవకారుణ్య అన్నదాన సమాజ భవనమున జరుగును.

ఆనాటి కార్యక్రమానికి అధ్యక్షులు: శ్రీ పింగళి లక్ష్మీకాంతకవి, ఎం. ఏ. (శ్రీ వేంకటేశ్వర విద్యాలయ ప్రథానాంధ్ర భాషాచార్యులు తిరుపతి) ఉదయము 7-30 నుండి 8 వరకు శ్రీ రామవిలాస సభా భవనమునుండి శ్రీ జీవకారుణ్య సమాజ భవనము వరకు శ్రీ శర్మగారి ఊరేగింపు 9 గంటలకు సరస్వతీపూజ 9-30 గంటలకు విద్వత్పూజ 9 గంటలకు గీతాపఠనం కుమారి మైథిలి; కుమారి కరుణ 9-30 గంటలకు సాంస్వతోపన్యాసములు సన్మానసభ సాయంకాలము 4-30 గంటలకు అధ్యక్షులు శ్రీ శీరం గోవింద రాజులు నాయుడుగారు (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్) సభను మహాకవి శతావధాని శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి గారు ఎం. ఎల్. సి ప్రారంభించెదరు 6-30 గంటలకు శ్రీ శర్మ గారికి శాస్త్రోక్తముగ సన్మానము జరుగును సంగీత కళానిధి శ్రీ చిత్తూరి సుబ్రహ్మణ్యం గాత్ర సంగీతము వయొలిన్: శ్రీ పి. సోమయాజులు మృదంగం: శ్రీ షణ్ముగానందం 8.30 గంటలకు మంగళ వాద్యములు.

మాస్టరు తారాసింగ్ ఆరోగ్యం

అమృతసర్, అక్టో 16

అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ క్రమంగా ఆరోగ్యాన్ని పుంజుకుంటున్నారు. నిన్న ఉత్సాహముగా కాన్పించారు. అకాలీదళ్ హైకమాండ్ సభ్యులు నిన్న ఆస్పత్రిలో తారాసింగును కలిసి అకాలీదళ్ వర్కింగుకమిటీ తీసుకున్న నిర్ణయాలను తెలిపారు.

.....

జిల్లాయిన్స్యూరెన్సుపజెంట్లసంఘ కార్యవర్గం

(స్వ. విలేఖరి)

గుంటూరు, అక్టో 16

గుంటూరుజిల్లా ఇన్స్యూరెన్సుపజంట్ల సమావేశము గుంటూరు అరండల్‌పేట యల్. ఐ. సి క్లబ్‌లో యిటీవల శ్రీ యస్. మాలకొండారెడ్డి అధ్యక్షతన జరిగినది. వివిధ ప్రాంతములనుండి గుంటూరు జిల్లాలోని బ్రాంచిఆఫీసులు సబ్ ఆఫీసుల ప్రాంతములలో పని చేయు ఏజంట్లు సమావేశమునకుహాజరైరి.

2 గంటల చర్చల అనంతరము అసోసియేషన్ రిజిష్టరు చేయుటకును, సంవత్సర చందా ప్రతి ఏజంటు వద్ద నుండి రు. 0-50 న. పై. లు వసూలు చేయుటకును, సంఘమురిజిష్టరుచేయించిన అనంతరము జిల్లా ఏజంట్ల మహాజన సభ యేర్పాటు చేసి ఒక క్రమబద్ధమైనకార్యవర్గమును ఎన్నుకొనిఏజంట్ల కష్టనిష్ఠురముల తొలగించే కృషిచేయుటకును యీ క్రిందివారిని శాశ్వాలికముగా ఒకకమిటీగా ఏర్పాటుచేయడమయినది.

అధ్యక్షులు: శ్రీ ఎస్ మాలకొండారెడ్డి, ఉపాధ్యక్షులు: (1) పి. ఆదినారాయణ గుప్త - గుంటూరు, (2) శ్రీ ఆదిపూడి వీరరాఘవయ్య-చీరాల, [3] శ్రీ డి. నాగరాజు-సత్తెనపల్లి; ప్రధాన కార్యదర్శి: శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్య గుప్త - గుంటూరు, సహాయ కార్యదర్శి: శ్రీ పొన్నికంటి వెంకట సుబ్బారావు - గుంటూరు, కోశాధికారి:- శ్రీ జె. విశ్వేశ్వరరావు - గుంటూరు, సభ్యులు శ్రీ గాదం శెట్టి సూర్యనారాయణ చీరాల, శ్రీ ఎస్. రఘురామ్ - గుంటూరు, శ్రీ పి. జగన్నాథము గుప్త - నర్సరావుపేట, శ్రీ టి లక్ష్మణరావు-పెదవడ్లపూడి, శ్రీ జి. యస్ శర్మ - గుంటూరు.

బిహార్‌లోని వరద ప్రాంతాలు

పాట్నా, అక్టో 16

భాగల్‌పూర్ పాట్నా డివిజన్‌లో ముఖ్యంగా మాంఘీర్ జిల్లాలో వరద దెబ్బతిన్న ప్రాంతాలను ప్రధాని నెహ్రూ విమానం ద్వారా పరిశీలించి చూచారు.

బ్రిటన్ విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు

సాలుకు పౌ 2,59,00,000 ఖర్చు

లండన్, అక్టో 16

శాస్త్ర వైజ్ఞానిక పరిశోధనలకు బ్రిటన్‌లోని విశ్వవిద్యాలయాలు 1959-60లో పౌ 2 59,00,000 వెచ్చించినవి. విశ్వవిద్యాలయాలధనసహాయ సంఘం ప్రకటించిన నివేదికలో యీ సంగతి ఉన్నది. 21 విశ్వవిద్యాలయాలూ, 33 కళాశాలలూ ప్రభుత్వ సహాయం పొందుతున్నవి.

ఒక్కొక్క పరిశోధనకి 1959-60 లో 2,140 పౌండ్లు వెచ్చించినారు.

1960 అక్టోబరు నాటికి పరిశోధనలు చేస్తున్న విద్యార్థుల సంఖ్య 1,06,000.

లోకసేవాసంఘ నాయకుని మృతి

పురులియా, అక్టోబరు 16

లోకసేవాసంఘనాయకుడు అతుల చంద్రఘోష్ నిన్నవారిస్వగృహంలో మరణించారు. వీరివయస్సు 81 సంవత్సరాలు. వీరికి అక్టోబర్ 5 న గుండెపోటు వచ్చినప్పటినుండి అస్వస్థతగా ఉన్నారు.

సవరించబడ్డ ఓటర్ల జాబితాల ప్రచురణ

హైద్రాబాదు, అక్టో 16

ముషీరాబాదు, సుల్తాన్‌బజారు, బేగంబజారు, ఆసిఫ్‌నగర్, హైకోర్టు, మలక్‌పేట, యాకుత్‌పురా, పత్తర్‌గట్టి, నియోజకవర్గాలలోని ఓటరుల సవరించబడ్డ ముసాయిదా జాబితాలు ప్రకటించబడ్డాయి. వీటిని చూడగోరేవారికి ఆయా వార్డులలోని శాంటరీ వార్డులు, సర్కిల్ ఆఫీసులలో యివి అందుబాటులో వుంచబడ్డాయి.

రేడియో ధార్మికశక్తి ప్రభావ పరిశోధకుని మృతి

టోకియో, అక్టో 16

అణుబాంబు ప్రయోగింపబడిన నాగాసకి, హిరోషిమాలోని మానవ శరీరంపై రేడియో ధార్మికశక్తి ప్రభావాన్ని పరిశోధించిన జపాన్ శాస్త్రజ్ఞుడు రక్తపు క్యాన్సర్‌తో మరణించాడు. 52 సంవత్సరాల వయస్సు కలిగిన డా॥ కొయిచిమురాజీదాదాపు 26 సంవత్సరాల జీవితాన్ని పరిశోధనకై వెచ్చించాడు.

జంఖానా రేసులు సికింద్రాబాద్

18-10-1961 బుధవారము

6 పందెములు: మొదటి పందెం సా॥ 2-45

బసప్ప మెమోరియల్ కప్ మరియు ఫిలిమ్‌స్టుడియోస్ కప్

దసరా దీపావళి అమ్మకం

అధునాతన దుస్తులు, కొత్త రకములు, సరసమైన ధరలు

షర్ట్స్, బుష్‌షర్ట్స్, (100% ఐ. సి. ఐ. టెరిలెన్ కూడ కలవు)

ఫ్రాక్స్, బాబాసూట్స్, ఉలెన్ స్వెట్టర్స్, స్త్రీ పురుషుల దుస్తులు, ప్రత్యేక స్టాకు గలదు.

దయచేయండి:

రామ్ డ్రెసెస్

సుల్తాన్‌బజార్ క్రాస్- హైదరాబాద్.

(A. A.)

12 వ సంయుక్త వారం

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కలసివుంటే కలదు సుఖం

తా॥ యస్. టి. రామారావు, సావిత్రి, యస్. వి రంగారావు

రీగల్ - హైదరాబాదు

ఆటలు: 6-15, 9-30.

రహత్ - ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్.

—నవయుగ విడుదల.

18 వ సంయుక్త వారం

మీకు కావలసిన

టెరిలైన్ షర్టు, బుష్ షర్టు మా వద్ద గలవు.

టెరిలైన్ ఫ్రాక్స్

మీ పిల్లలకు తగినవాటిని

దసరా పండుగకు

దిగుమతి చేయబడినవి

నిరాశ చెందక త్వరపడండి!

పరిమితమైన స్టాకు మాత్రమే గలదు.

ప్రైస్ లాండ్

48, బషీర్ బాగ్ రోడ్, గాంధీ మెడికల్ కాలేజి యెదుట,

హైద్రాబాద్ (ఆం. ప్ర.) ఫోన్: 33233.

(Bahar)

వ్యవసాయ మరియు పారిశ్రామిక ప్రదర్శనం

వరంగల్ (ఆం. ప్ర)

1961 నవంబర్ 25 నుండి డిసెంబర్ 20 వరకు

టెండరు నోటీసు

ఒక మాసమునకు దిగువ పనుల నిర్వహించుటకు జనరల్ సెక్రెటరీ, ఎగ్జిబిషన్ కమిటీ, సిటీ మున్సిపల్ ఆఫీసు, P. O. హన్మకొండ, వరంగల్ జిల్లా అడ్రసుకు 5-11-1961 సా॥ 2 00 గం. వరకు అందునట్లు విడిగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. తాత్కాలిక విద్యుత్ సర్వాట్లు (లైసెన్సుగల కంట్రాక్టర్లు మాత్రమే)
2. తాత్కాలికమైన తడికలు, వెదురుస్టాల్స్ నిర్మాణం.

ఇండస్ట్రియల్ & అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ (హైద్రాబాద్) లిమిటెడ్.

కంపెనీ వాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశమును కంపెనీ రిజిష్టర్డు కార్యాలయము గన్ ఫౌండ్రి, హైద్రాబాద్ (ఆం. ప్ర.) నందు 25-11-1961 సా॥ 3-0 గం. జరిపి దిగువ తీర్మానములను పరిశీలించి అవసరమయ్యే యెడల సవరించి లేక యథాప్రకారము ప్రత్యేక తీర్మానముగా అంగీకరించుట.

"1956 కంపెనీల చట్టపు 31 (1) సెక్షన్ నిబంధనలనుబట్టి ఈ కంపెనీ ప్రయివేటు కంపెనీగాను మరియు యీ సమావేశమునకు హాజరు పరుచు డాక్సీపు డాక్యుమెంటులోగల రెగ్యులేషనులను కేంద్ర ప్రభుత్వ అనుమతిని బట్టి మరియు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్ ఆమోదించి, అందజేయుట అటు తరువాత ఛెయిర్మన్ చే గుర్తింపబడుటను బట్టి మరియు ప్రస్తుత ఆర్టికల్స్ లో అదనముగా చేర్పుట, మినహాయించుట మున్నగు మార్పులుచేసిన తరువాత కేంద్రప్రభుత్వ అనుమతి పొందిన తేదీనుండి అమలు జరిపి కేంద్రప్రభుత్వముచే డాక్సీపు డాక్యుమెంటులో మార్పుచేయబడిన రెగ్యులేషన్సు ముద్రణ కాపీని ఆమోదపు అనుమతి తేదీనుండి ఒక మాసములోపున కంపెనీచే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కు అందజేయబడునని తీర్మానించనైనది.

వివరణాత్మకమైన జాబితా (కంపెనీల చట్టపు యు/ఎస్/178 లో కోరబడిన ప్రకారం.)

ఈ కంపెనీ 1920 ఫసలీ హైద్రాబాద్ కంపెనీల చట్టపు నెం. 4 ప్రకారము రిజిష్టరయివున్నది. అందులో ప్రయివేటు కంపెనీగా రిజిష్ట్రేషనుకు నిబంధనలేదు. ఇప్పుడు 1956 కంపెనీల చట్టపు ఆంధ్రరాష్ట్రమునకు వర్తింపచేయబడినది కావున పబ్లిక్ కంపెనీకి బదులు ప్రయివేటు కంపెనీగా నిర్వహించుటకు మేనేజిమెంటువారు ప్రతిపాదించుచున్నారు. 1956 కంపెనీల చట్టపు యు/ఎస్ 31 (1) యీ కంపెనీని ప్రయివేటు కంపెనీగా మార్చుట కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు పంపుచున్నారు. పైన పేర్కొనబడిన సెక్షన్ క్రింద ఆమోదమునకు ప్రత్యేక తీర్మానము కోరబడినందున అట్టి దానిని సభ్యులచే ఆమోదమునకు ప్రతిపాదించబడినది. మీరు పైసమావేశమునకు హాజరై మీ యిష్టానుసారము వోటు చేయవలెనని కోరనైనది ప్రస్తుతముగల ఆర్టికల్సుకు బదులుగా ప్రతిపాదించబడిన అసోసియేషన్ ఆర్టికల్స్ సమూనా సభ్యుల తనిఖీకొరకు పనిరోజులలో ఉ॥ 11-0 నుండి సా॥ 5-0 గం॥ వరకు తెరచి వుంచబడును.

నోటు:- (సభ్యుడు హాజరై వోటు చేయవచ్చును, తన తరపున ప్రాక్సీని నియమించుతోవచ్చును అట్టి ప్రాక్సీ సభ్యుడయి వుండనవసరము లేదు.)

హైద్రాబాద్
14-10-61

బోర్డు అనుమతిన
టి. కె. శాము
మేనేజింగ్ డైరెక్టర్.

రేపే విడుదల

రామకృష్ణ ప్రొడక్షన్స్ వారు సమర్పించు:

దసరా కానుక

టాక్సీరాముడు

తా॥ ఎన్, టి. రామారావు, దేవిక, జగ్గయ్య, రేలంగి, రాగిణి, గుమ్మడి, గిరిజ.

దర్శకుడు: వి. మధుసూదనరావు సంగీతం: టి. వి. రాజు

దీపక్ మహల్ హైద్రాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ప్రతి రోజు 3 ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

రాజరాజేశ్వరి వరంగల్ — రమేష్ నిజామాబాద్ — సిటీ రాయ్‌చూర్ — భారత్ కరీంనగర్

—ఈస్టిండియా విడుదల.

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

టెండరు నోటీసు

షక్కర్ నగర్ లోని నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్‌కు చెందిన పంచదార ఉత్పత్తికి సంబంధించిన యీ దిగువ పనుల నిమిత్తం సీల్డు టెండర్లు కోరబడుతున్నవి:

(1) బాగింగ్ హౌస్ లో బాగింగ్.
(2) గోదాముల్లో స్టాకింగ్.
(3) లారీలు, వ్యాగన్లలోకి లోడింగ్.
(4) ఇతర రకాల పనులు.

ఆయా పనుల వివరాలు షరతులు నిబంధనలతో కూడిన టెండర్ ఫారంలు ఫతేమైదాన్ రోడ్ లోగల నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ కార్యాలయంలో కార్యాలయం పనిచేసే వేళల్లో రు. 1 చెల్లించి పొందవచ్చును.

1961 అక్టోబరు 20 శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకూ టెండర్లు స్వీకరించబడుతాయి.

(సం) చీఫ్ అకౌంటెంట్

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ ఫతేమైదాన్ రోడ్, హైద్రాబాద్.

హైద్రాబాద్ అశోక్ సినిమాలో

1961 అక్టోబర్ 20 నుండి 26 తేదీ వరకు

సోవియట్ చిత్రప్రదర్శనోత్సవము

జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

1961 అక్టోబర్ 20. 21. "ఫార్టీ ఫస్ట్"
సోవోకలర్ "మాస్ ఫిలిమ్" స్టుడియో
తనవిరోధితో ప్రేమసంబంధము కల్పించుకొన్న బాలిక విషాదగాథ.
అంతర్జాతీయ చిత్రోత్సవములో బహుమతి పొందిన చిత్రం.
తా॥ ఐజోల్డా ఇజ్‌విట్‌స్కాయా
ఒలెగ్ స్ట్రిజ్ హెనోవ్.

1961 అక్టోబర్ 22 తేదీ: "లైలా-మజ్ను"
సోవోకలర్, తజిక్ ఫిలిమ్ స్టుడియో
చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రేమికుల గాథ.
తా॥ ఎన్. తర్డిమోవ (లైలా)
వి. జురాబీ (మజ్ను)

1961 అక్టోబర్ 23, 24 తేదీలు: "ఫస్టు ఫ్లయిట్ టు ది స్టార్స్"
అంతరిక్షయాత్రి చేసిన ప్రపంచ ప్రథమ వ్యక్తి "యురిగగారిన్ భూప్రదక్షిణ"

1961 అక్టోబర్ 25, 26 తేదీలు: "ఫేట్ ఆఫ్ ఎ మ్యాన్"
మాస్ ఫిలిమ్ స్టుడియో
అంతర్జాతీయ చిత్రోత్సవములో స్వర్ణపతకము బహుమతి పొందిన చిత్రము
అసాధారణశక్తి, నిజాయితీని చిత్రించిన గాథ.
"క్వయెట్ ఫ్లోస్ ది డాన్" రచయిత షోలోఖోవ్ కథ ఆధారముగా తీయబడిన చిత్రం.
దర్శకుడు: ప్రధాన పాత్రధారి: సెర్గిబండార్చుక్.

ఉత్తమ సోవియట్ పార్ట్ ఫిలిమ్స్ చూపబడును.

త్వరగా బుక్ చేసుకోండి! అన్ని ఇంగ్లీషులో

ఆర్గనైజింగ్ కమిటీ
నవభారత్ డిస్ట్రిబ్యూటర్స్.

(Interads)

త్వరలో విడుదల

మీరు ఎప్పుడూ మరువలేని శ్రావ్యమైన పాటలు,
హృదయాన్ని ఉర్రూతలూగించు కథావస్తువు.
జూపిటర్ పిక్చర్స్ వారి

శ్రీకన్యకాపరమేశ్వరి మాహాత్మ్యం (తెలుగు)

తా: శివాజీగణేశన్, పద్మిని, నంబియార్, టి ఆర్. రాజకుమారి, ఎం. ఎన్. రాజం.

దర్శకత్వం: ఎ. ఎస్. ఏ. స్వామి. సంగీతం: ఆర్. సుదర్శనం.

మీ అభిమాన థియేటర్లలో

రామకృష్ణా పిక్చర్స్ వారి విడుదల.
8033-A. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
గ్రామ్స్: "డిలెక్స్" ఫోన్ నెం: 78696.

Edited Printed and Published by N Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. at the Golkonda Printing Press Hyderabad A. P

ఆర్.టి.సి. కార్మికుల సభ

(స్వ. వి)

గుంటూరు, అక్టో 16

ఇండియన్ నేషనల్ ట్రేడు యూనియన్ కాంగ్రెసు (ఆంధ్రశాఖ) నిర్ణయించిన హారోత్సవ కార్యక్రమాలు సందర్భము లో గుంటూరు ఫేమస్ టిఫ్ టుబాకో కంపెనీలో యీ నెల 7వ తేదీ రాత్రి ఆంధ్ర ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యమున ఆర్.టి.సి. కార్మికుల సభ జరిగినది. సభకు జిల్లా ఐ ఎన్. టి. యు.సి. అధ్యక్షులు శ్రీతమ్మారంగారెడ్డి అధ్యక్షతవహించారు. అధ్యక్షులు కార్మికులు అయిక్యంగా వుండి సంఘాన్ని పటిష్టము చేసుకున్నప్పుడే సమస్యలు పరిష్కరించబడుతాయని ఉద్బోధించారు.

ఐ. ఎల్. టి. డి. స్టాఫ్ అసోసియేషను కార్యదర్శి శ్రీ బి తిరుమలరావు కార్మికుల సమస్యలను పరిష్కరించుచున్నపుడే సంఘము బలపడుతుందనీ ఆర్. టి. సి. కార్మికుల కార్యక్రమాలలో పూర్తిగా తోడ్పడుదుమనీ హామీ యిచ్చారు.

సంఘ కార్యదర్శి శ్రీ షేక్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గుంటూరు జిల్లాలో బస్సుల జాతీయీకరణలో ప్రయివేటు బస్సులలో పని చేయు వర్కర్లందరను ఆర్. టి. సి. ఉద్యోగులుగా తప్పనిసరిగా గుర్తించాలని జిల్లాలోని వి.సి.గేడుల ఉద్యోగములకుకూడా వర్కర్లలోతగినవారుండిన వారికే ప్రాధాన్యం యిచ్చి నియమించాలనీ ఆర్. టి. సి. వారిని కోరారు

1957వ సంవత్సరానికిముందు సర్వీసులో వున్న కార్మికులకు ఒక జీతాల స్కేలు, తదుపరి చేరినవారికి మరొక స్కేలు ద్వారా తగ్గించారనీ, దానివలన ఆంధ్రలోని కార్మికులకు అన్యాయము జరిగిందన్నారు. అందువలన 1957 కు ముందు స్కేలును అమలు జరిపి జీవితపరిమాణం పెరుగుదల ననుసరించి కనీసము పూర్తి జీతములో 25లు పెంచాలని ఆర్. టి. సి. మేనేజిమెంటును కోరారు. సెక్రటరీ వందన సమర్పణతో సభ ముగిసినది. —...

తాజ్ మహల్ కు ప్రత్యేక మరమ్మత్తులు

ఆగ్రా, అక్టోబరు 16

తాజ్ మహల్ కు ప్రత్యేకమైన మరమ్మత్తులు చేస్తున్నారు. శిథిలమైన ఎర్రరాయిని తీసేసి (సింహద్వారంవద్ద), క్రొత్త పోకడలతో నిర్మిస్తారు. యీ సమాధి యొక్క పాలరాళ్లు కొన్ని తీసి క్రొత్తవి వేస్తారు. రసాయన ద్రవ్యాలతో యీ సమాధి అంతా కడుగుతారు కూడా. పురాతనవస్తు పరిశోధన శాఖవారి రసాయన ద్రవ్య ప్రవీణులు పాలరాయి చెడిపోకుండా పాలరాతిని శుభ్రపరిచే రసాయన ద్రవ్యాల్ని కనిపెట్టారు. ప్రథమంగా తాజ్ మహల్ యిలా పరిశుభ్ర పరచబడుతున్నది. (నెఫెన్)

అలిఘర్ ఉపన్యాసకునకు అర్జెంటైనా గౌరవం

అలిఘర్, అక్టోబరు 16

అలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయములో రసాయన శాస్త్ర శాఖలో ఉపన్యాసకులు డాక్టర్ అజీజుర్ రహమాన్‌ను అర్జెంటైనాలోని యునివర్సిడడ్ నేషనల్ డెల్ సుర్ భయ్యా బ్లాంకా యొక్క వైస్ ఛాన్సలరుగా ఎన్నుకొన్నారు.

వ్యవసాయ పట్టభద్రులకు ఖాళీలు

ప్రముఖ పారిశ్రామిక సంస్థకు వ్యవసాయ పట్టభద్రులు, లేక డిప్లొమా హోల్డర్లు కావలెను. ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, తెలుగు భాషలు వ్రాయుట చదువుటలో మంచి అనుభవముగలిగి యోగ్యులై వుండవలెను. దరఖాస్తు దారులకు కుటుంబపు వ్యవసాయము వుండి 26 సంవత్సరములోపు వయస్సుగలిగి వుండవలెను. యోగ్యతలు అనుభవమునుబట్టి వేతనము వుండును. అభ్యర్థులు విద్యాయోగ్యతల కాపీలుమరియు పెట్టిమోనియల్స్ దరఖాస్తుల వెంట పంపవలెను. జవాబు బాక్స్ నెం: 640 C/o గోలకొండ పత్రిక.

రేపటి నుండి

ప్రారంభం

శ్రీ ప్రొడక్షన్స్

శాంతి నివాసం

నాగేశ్వరరావు, రాజసులోచన, దేవిక, రేలంగి, కాంతారావు.

సుభాష్

ముషీరాబాద్.

(1 వ పేజి తరువాయి)

మొత్తం 158/- రూ.లు కాగా, కొత్త పేస్కేలు (80-145) అంతిమ వేతనం 145/-, కరువుబత్తెం 10/- మొత్తం 155/- రూ.లే అవుతున్నది.

తెలంగాణా స్కేళ్ళలోయిన 54-98 న్నర, 81-130, 130-190, 154-275 మరియు 280-345 లకు సమానమైన కొత్త స్కేళ్ళు ప్రకటింపబడలేదు. 1958లో పేకమిటీ సిఫారసులు అమలు పరచేటప్పుడు కూడా ఈ స్కేళ్లలో పనిచేసే చాలా మంది ఉపాధ్యాయులకు అప్పటి కొత్త స్కేళ్ళు వర్తింపజేయలేదు. మళ్ళీ ఈసారికి కూడా ఈ స్కేళ్ళను స్పృశింపక విడచిపెట్టడం విచారకరమని స్థాయీ సంఘం భావించినది.

అక్టోబరు 21 న హైదరాబాదులో రాష్ట్రసంఘ కార్యనిర్వాహకవర్గసమావేశంజరిగి యీకొత్తస్కేళ్ల పరిణామాలు ఎదుర్కొడానికి పరిశీలనజరుగగలదు.

నగర వార్తలు

ఆంధ్ర రాష్ట్ర సోమవంశ క్షత్రియ సంఘము

ఈ సంఘము యొక్క వార్షికోత్సవము శ్రీప్లవ నామసం॥ అశ్వయుజ శు॥ 13 ఆదివారము (ది22 అక్టోబరు1961) మధ్యాహ్నము 12 గంటలకు వైశ్య భవనము ఫీల్ ఖానలోఈదిగువ కార్యక్రమ ప్రకారం జరుగ గలదు. 12 గంటలనుండి కార్యక్రమం ప్రారంభం కాగలదు,

ముంతాజ్ కళాశాల విద్యార్థి సంఘం

ముంతాజ్ కళాశాల విద్యార్థి సంఘానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గత గురువారం నాడు ప్రారంభోత్సవం చేశారు. సంఘ అధ్యక్షులు శ్రీ గజి వుద్దీన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ శాక్తాద వైష్ణవుల సమావేశం

హైద్రాబాద్, అక్టో 16

ఆంధ్రప్రదేశ్ వెనుకబడినతరగతుల సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ కాపూరి పట్టాభిరామయ్య అధ్యక్షతన నిన్న కవాడిగూడాఆంజనేయస్వామి దేవాలయంలో(హైద్రాబాద్) ఆంధ్రప్రదేశ్ సాక్తాని వైష్ణవుల సభ జరుపబడింది. సభలో సుమారు పందమందిసంఘప్రతినిధులు పాల్గొన్నారు. సభాధ్యక్షులు శ్రీ పట్టాభిరామయ్య సంఘ ఐక్యత మరియు శ్రేయస్సుమున్నగు సంఘపురోభివృద్ధి విషయములను గూర్చి ఉపన్యసించారు.

సంఘనివేదికను శ్రీ యన్ రాధాకృష్ణ చదివారు పిదప శ్రీ యతిరామానుజయ్య శ్రీ టి. లక్ష్మణస్వామి శ్రీ యన్ అనంత స్వామి శ్రీ టి. దశరథరావు ప్రసంగించారు.

శాక్తాదవైష్ణవ సభలో సంఘ పూర్వ చరిత్రసంతయు విపులముగా చర్చించనిపిమ్మట ఆంధ్ర ప్రదేశ్ శాక్తాదవైష్ణవ సర్వసభ్య సమావేశమునుజరిపి త్వరలో సంఘమును స్థాపించి ప్రస్తుతమున్న ఉభయ సంఘములనగా శాక్తాదవైష్ణవ సంఘం హైద్రాబాద్ స్టేటు మరియు శాక్తాద వైష్ణవ (సాక్తాని) సంఘం సికింద్రాబాద్ అందులో విలీనము చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

శ్రీ యన్ రాధాకృష్ణ వందన సమర్పణ కావించారు.

మంచిరకాల్ని గుర్తించే పద్ధతి

ఆగ్రా, అక్టోబర్ 16

మంచిదైంది, చెడ్డదైంది గుర్తించేందుకు పాలరాళ్ళు ఆగ్రాలో తయారైన వాటిమీద చేసేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రవేశపెట్టింది. పాలరాళ్ళువిగ్రహాలు టేబిల్ లాందరు వింత వస్తువులు ఆటవస్తువులు కూడా యీలా గుర్తింపబడతాయి. (నెఫెన్)

.....

50 శాసనసభస్థానాలకురిపబ్లికన్ పార్టీ పోటీ

సికింద్రాబాదు, అక్టో 16

అఖిల భారత రిపబ్లికన్ పార్టి వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో 50 శాసనసభ 20 పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తుంది. ఇంతవరకు ఈ పార్టికి రాష్ట్రంలో అంతపలుకుబడి లేదు. కనుకనే తక్కువ సంఖ్యలో అభ్యర్థులను పోటీచేయిస్తున్నట్లు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. శివాజీ వెల్లడించారు.

నేపాల్ లో వారపత్రికపై నిషేధం

కాట్మండు, అక్టో 16

స్థానిక వార పత్రిక నయాసందేశ్‌ను కాట్మండు మెజస్ట్రేట్ ఆరు నెలల కొరకు నిషేధించారు.

అమ్మకమునకు

డీసెల్ ఇంజన్ 110 నుండి 121 హెచ్. పి., 500 ఆర్. పి. ఎమ్. వర్టికల్, క్రాస్లీ ఇంజన్.

వివరములకు వ్రాయండి:
పి. రాయ్ అండ్ కంపెని
పోస్టు బాక్స్ నెం: 189 A. 121, కామర్స్ హౌస్, మిడోస్ స్ట్రీట్, బొంబాయి-1.
ఫోన్: 252436.
గ్రామ్: "సిరాయ్‌కో"

పుల్లెన్, సిల్కు, నూలు వస్త్రముల యిస్త్రీ చేయుటకు అనుభవజ్ఞులైన వారు కావలెను. అనుభవము, అర్హతనుబట్టి వేతనము యివ్వబడును.

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

వర్కుషాప్: భూలోక్‌పూర్, ముషీరాబాద్.

దసరా & దీపావళి పండుగలకు

అమున్ డ్రెస్‌ల కొనండి

ఆకర్షణీయ ధరలు:

బాబాసూట్స్, బుష్‌షర్టులు, జర్కిన్స్, ప్యాంట్లు, ఫ్రాక్స్, బ్లౌసెస్, పిల్వార్స్ మరియు అల్లిక దుస్తులు, చేతి తయారీలు.

దయచేయండి:

'అమున్ ప్రొడక్ట్స్' (సేల్స్ ఎంపోరియం)

కోఠి బస్ స్టాండ్ (మున్సిపల్ కొత్త మల్లీలు), హైద్రాబాద్-ఆం ప్ర.

(A. A.)

తప్పక దర్శించండి:

1961 అక్టోబర్ 22, 23, 24, 25 తేదీలలో

లేట్, సాలార్ జంగ్ బహదూర్ చే సేకరించబడిన వస్తువుల

4 రోజుల గొప్ప వేలం

సిటీ ప్యాలెస్ దివాన్ దేవిడీ యందు జరుపబడును

క్యూరియోస్, పూర్వపు చైనా, ఫ్రెంచి, ఇస్తాంబుల్ వాసెస్, ఇంగ్లీష్ కార్నికరీ, కట్లరీ, కట్ గ్లాస్ వేర్, ఇ. పి. వేర్, పాలరాతి కంచు విగ్రహములు, చాందిలరీలు, ఇంగ్లీష్, ఫ్రెంచి, జపానీస్, ఇండియన్ ఫర్నిచర్, ఎలక్ట్రిక్ శానిటరీ ఫిట్టింగులు, క్యాప్టివన్, పాలరాతి ఫౌంటెనులు మరియు అనేకమైన విలువైన వస్తువులు గలవు.

తనిఖి 1961 అక్టోబర్ 20, 21 తేదీలు

జె. మూసా అండ్ సన్స్,
ప్రఖ్యాత ప్రభుత్వ పబ్లిక్ ఆక్షనీర్స్
దివాన్ దేవిడి, హైద్రాబాద్-2. (ఆం. ప్ర.)
ఫోన్: ఆఫీసు: 5111. రెసిడెన్స్: 4849.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నోటీసు

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో హెల్త్ విజిటర్‌గా పని చేయుటకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

వేతనపు స్కేలు: రు. 90-4-110-5-150, కాన్వేయన్స్ అలవెన్సు రు. 15, రూల్స్ ప్రకారం తదితర అలవెన్సులు.

అర్హతలు: హెల్త్ విజిటర్స్ ట్రేనింగ్ కోర్స్ సర్టిఫికెట్.

వయస్సు: 30 సంవత్సరాలలోపు ఉండాలి, నిజమైన తెలంగాణ ముల్కీ అయిఉండాలి.

వయస్సు, అర్హతలు, అనుభవం మున్నగు వాటికి సంబంధించిన సర్టిఫికెట్ల అటెస్టెడ్ కాపీలతోపాటు దరఖాస్తులు స్వదస్తూరీలో కమీషనర్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చిరునామాకు 25-10-61 దాటకుండా పంపాలి.

కమీషనర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

ఉల్లాసముగా ఉండండి!

దసరా పండుగకు

ఇప్పుడే పెద్ద స్టాకు వచ్చిన

మా అందమైన దుస్తుల ధరించండి,

మీకు నచ్చినవాటిని

దిగువ 3 కేంద్రములలో దర్శించండి:

SAMSONS DRESSES

సోల్ ఏజంట్లు

కె. జి. మహదేవ్‌రావు & కంపెని

సుల్తాన్ బజార్, హైద్రాబాద్.

వాన్‌గార్డు అప్పెరల్స్

అబిడ్ రోడ్, హైద్రాబాద్.

గ్లామర్

మహాత్మాగాంధిరోడ్ (గాంధి విగ్రహం ఎదుట), సికింద్రాబాద్.

రజతోత్సవం చేసుకొన్న మహత్తర చిత్రం

రేపు మధ్యాహ్నం 2-30 గం॥ తిరిగి విడుదల

పద్మశ్రీ వారి:

శ్రీ వేంకటేశ్వరమాహాత్మ్యం

సాగర్-హైద్రాబాద్.

—ఈస్టుఇండియా విడుదల.